ప్రజాశక్తి
శుక్రవారం 30 జూన్ 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న నాయకులు

బషీర్‌బాగ్ లాంటి

ఉద్యమానికి సిద్ధం కావాలి

- విద్యుత్తు ఛార్జీల పేరుతో దోపిడీ చేస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు
- సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య
- గడియార స్తంభం సెంటర్లో నిరసన

ప్రజాశక్తి-చీరాల

కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశ పెట్టిన విద్యుత్ చట్ట సవరణ బిల్లులో భాగంగా స్మార్ట్ మీటర్లను తీసుకొచ్చి ప్రజల సొమ్మును దోపిడి చేసేందుకు కుట్ర పన్నిందని, తక్షణమే విద్యుత్ చట్ట సవరణ బిల్లును వెనక్కి తీసుకోవాలని, లేకుంటే బషీర్ బాగ్ లాంటి ఉద్యమానికి ప్రజలందరూ సిద్ధంకావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గంగయ్య అన్నారు. పెంచిన విద్యుత్ ఛార్జీలు, స్మార్ట్ మీటర్లను వ్యతిరేకిస్తూ సిపిఎం ఆధ్వర్యంలో గురువారం స్థానిక గడియార స్తంభం సెంటర్లో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ విద్యుత్ ▶ 2లో

మిట్టపాలెంలో ఉద్రిక్తత

- 'అశోక్‌బాబూ.. మా ఇంటికి రావొద్దు..' అంటూ నిరసన తెలిపిన వైసిపికి చెందిన ఓ గ్రూపు
- ఉద్రిక్త వాతావరణంలో 'గడపగడపకూ' కార్యక్రమం
- టివి5 ప్రతినిధిపై అశోక్‌బాబు అనుచరుల దాడి

అశోక్‌బాబు రావొద్దంటూ పోస్టర్లతో గ్రామస్తులు

ప్రజాశక్తి-కొండపి

'అశోక్‌బాబూ.. మా ఇంటికి రావొద్దు' అంటూ మండలంలోని మిట్టపాలెంకు చెందిన ఓ వైసిపి గ్రూపు వాల్‌పోస్టర్లతో గురువారం నిరసన తెలిపింది. వైసిపి కొండపి నియోజక వర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తన గ్రూపునకు చెందిన గ్రామ నాయకులతో మిట్టపాలెంలో 'గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం' నిర్వహించాలని నిర్ణయించారు. విషయం తెలుసుకున్న మిట్టపాలెంకు చెందిన మరో గ్రూపు వాళ్లు టిడిపి కోవర్టుగా ఉన్న వారితో గ్రామంలో ఎలా తిరుగుతారని.. ముందురోజైన బుధవారం నుంచే అశోక్‌బాబుకు వ్యతిరేకంగా నిరసన ▶ 2లో

అశోక్‌బాబుతో కార్యకర్త వాగ్వివాదం

యర్రగొండపాలెంలో నమాజు చేస్తున్న ముస్లిం సోదరులు

భక్తిశ్రద్ధలతో

బక్రీద్

బక్రీద్‌ను ముస్లిం సోదరులు గురువారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మసీదులకు వెళ్లి నమాజు చేశారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తున్న మంత్రి సురేష్

అవినీతికి తావు లేకుండా పాలన

రాష్ట్ర మంత్రి సురేష్

చీరాల టిడిపి టిక్కెట్‌కు పోటాపోటీ

- రోజురోజుకు పెరుగుతున్న ఆశావహులు
- వలసనేతల ప్రత్యేక దృష్టి
- పోటా పోటీగా కార్యక్రమాలు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

చీరాల నియోజకవర్గంలో టిడిపి టిక్కెట్‌ను ఆశించేవారు రోజురోజుకూ పెరిగిపోతున్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇక్కడ రాజకీయం వేడెక్కుతుంది. ఎన్నికల సమయంలో వలస నేతలు ఇక్కడి రావడం సర్వ సాధారణం. ఇప్పటికే టిడిపి టిక్కెట్‌ను ఆశిస్తున్న వారు ఎవరి ప్రయత్నాల్లో వారు ఉన్నారు. తాజాగా చీరాల ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ పొగడదండ రవికుమార్, పొన్నూరు మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ సజ్జా హేమలత ఈ జాబితాలో చేరారు. ఇటీవల యువగళం పాదయాత్రలో లోకేష్‌ను కలిసిన రవికుమార్ చీరాలలో పార్టీ పరిస్థితుల గురించి చర్చించినట్లు సమాచారం. సజ్జా హేమలత కూడా లోకేష్‌ను కలిశారు. చీరాలలో పార్టీ గెలుపుకోసం కృషి చేయాలని లోకేష్‌కు ఆమె సూచించారు. ప్రస్తుతం టిడిపి చీరాల నియోజక వర్గ ఇన్‌ఛార్జిగా ఉన్న ఎంఎం. కొండయ్య కలసి వచ్చేవారిని కలుపు కుంటూ పార్టీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. కొండయ్య చీరాల నుంచి పోటీ చేస్తారని కొందరు చెబుతున్నారు. కొండయ్య స్థానికేతరు డైనందున స్థానికులకే టిక్కెట్ ఇవ్వాలన్న వాదన కొందరు తెస్తున్నారు. చీరాల నియోజక వర్గంలో టిడిపికి అభిమానులు, ఓటర్లు దండిగా ఉన్నారు. ప్రధానంగా చేనేత, యాదవ వర్గీయుల ఓట్లు గణనీయంగా ఉన్నాయి. ఎప్పటి నుంచో చీరాలో స్థానిక నాయకత్వ సమస్య వెంటాడుతుంది. గతంలో చీరాల నుంచి డాక్టర్ సజ్జా చంద్రమౌళి, చిమటా సాంబు, డాక్టర్ పాలేటి రామారావు ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన ఆమంచి కృష్ణమోహన్ టిడిపి మద్దతు ప్రకటించారు. అనంతరం వైసిపిలో చేరారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో కూడా కరణం బలరామకృష్ణమూర్తి దేశం అభ్యర్థిగా గెలిచారు. అనంతరం వైసిపికి మద్దతు ప్రకటించారు. చిమటా సాంబు, డాక్టర్ పాలేటి రామారావు ప్రస్తుం వైసిపిలో ఉన్నారు. ఈ నేపథ్యంలో పార్టీని నడిపించే నేత లేకపోవడంతో యాదవ సామాజిక వర్గానికి చెందిన ఎంఎం. కొండయ్యను ఇన్‌ఛార్జిగా నియమించారు. చేనేతలు అత్యధిక సంఖ్యలో ఉన్న నేపథ్యంలో ఆ సామాజిక వర్గానికి చెందిన వారు టిక్కెట్ కోసం పావులు కదుపుతున్నట్లు తెలుస్తోంది.ఆ సామాజిక వర్గానికి చెందిన కాండ్రు శ్రీనివాసరావు ఇక్కడ టిక్కెట్ ఆశిస్తున్నారు. కాపు సామాజిక వర్గానికి చెందిన చీరాల దేశం పార్టి మాజీ ఇన్‌ఛార్జీ యడం బాలాజీ కూడా తన వంతు ప్రయత్నాలు చేస్తున్నారు. చీరాలకు చెందిన సజ్జా వెంకటేశ్వర్లు స్థానికంగా వివిధ కార్యక్రమాలు చేపడుతున్నారు. ముఖ్య నేతలు వైసిపిలో ఉన్నారు. ద్వితీయ, తృతీయ శ్రేణి నేతలు కరణం, ఆమంచి వర్గీయులుగా ఉన్నారు. టిడిపిలో టిక్కెట్ కోసం పెరుగుతున్న ఆశావహుల కారణంగా పెద్దగా ప్రయోజనం లేదు. స్థానిక పార్టీ క్యాడర్‌ను ఆయోమయంలోకి నెడుతున్నట్లవుతుంది.

మిట్టపాలెంలో ఉద్రిక్తత

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. వ్యతిరేకత విషయం తెలుసుకున్న అశోక్‌బాబు పోలీసులను ఎక్కువమందిని గ్రామానికి రప్పించారు. గురువారం తన గ్రూపునకు చెందిన నేతదలో గ్రామంలో గడపగడపకూ కార్యక్రమం నిర్వహించారు. దీంతో గ్రామానికి చెందిన సీనియర్ వైసిపి నాయకులు 'అశోక్‌బాబూ మాఇంటి రావొద్దు... జగనన్నే మాకు ముద్దు' అంటూ ... వాల్‌పోస్టర్లతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ముందుగా గ్రామంలో నిరసన తెలుపుతున్న వారి వద్దకు అశోక్‌బాబు వెళ్లగా వారు తమ నాయకుడు లేకుండా మీరు గ్రామంలో గడపగడపకూ కార్యక్రమాన్ని నిర్వహించడాన్ని తాము వ్యతిరేకిస్తున్నామని.. తిరిగి వెళ్లాలని అశోక్‌బాబుకు చెప్పారు. అశోక్‌బాబు వారి మాటలను లెక్కచేయకుండా గ్రామంలోని ఎస్సీ కాలనీలో కార్యక్రమం నిర్వహిస్తుండగా కాలనీవాసుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. ఓ ఇంటి దగ్గర కాలనీవాసులు అశోక్‌బాబును నిలిదీసి తమ నాయకుడు లేకుండా టిడిపి కోవర్టులను తీసుకొని గడపగడప కార్యక్రమం నిర్వహించడం సరైన చర్య కాదన్నారు. తమకు సమాధానం చెప్పి.. తమ నాయకుడి సమక్షంలోనే ఈ కార్యక్రమం నిర్వహించాలన్నారు.

టివి 5 ప్రతినిధిపై దాడి

ఈ ఘటనను టివి5 ప్రతినిధి చిత్రీకరించే క్రమంలో అశోక్‌బాబు అనుచరులు అనవసరంగా టివి 5 ప్రతినిధితో గొడవకు దిగారు. వీడియో తీస్తున్న సెల్‌ఫోన్‌ను లాక్కొనే ప్రయత్నం చేయగా అక్కడే ఉన్న పోలీసులు వారిని తప్పించి రిపోర్టర్‌ను అక్కడి నుంచి తీసుకొని వెళుతుండగా వెనుక నుంచి అశోక్‌బాబు అనుచరులు పరిగెత్తుకుంటూ వెళ్లి రిపోర్టర్‌పై దాడి చేసి.. అతని వద్ద నుంచి సెల్‌ఫోన్‌ను లాక్కున్నారు. అశోక్‌బాబు అనుచరులు పలువురు మీడియా ప్రతినిదులను కూడా దుర్భాషలాడుతూ వారివద్ద నుండి సెల్‌ఫోన్లను కూడా లాక్కున్నారు. దీంతోగ్రామస్తులకు, అశోక్ బాబు అనుచరులకు మధ్య ఘర్షణ వాతావరణం నెలకొంది. దీంతో పోలీసు వారు రెండు గ్రూపులనూ చెదరగొట్టారు.

బషీర్‌బాగ్ లాంటి ఉద్యమానికి సిద్ధం కావాలి

(మొదటిపేజీ తరువాయి)

సంస్కరణల పేరుతో కేంద్ర ప్రభుత్వం అదానీకి విద్యుత్ రంగాన్ని అప్పగించి.. దేశ ప్రజలపై పెను భారాన్ని మోపిందన్నారు. ఆ నిర్ణయం అమలుకు మన రాష్ట్ర ప్రభుత్వం పూనుకోవటం సిగ్గుచేటన్నారు. స్మార్ట్‌మీటర్ల పేరుతో విద్యుత్ వాడుకోవాలంటే సెల్‌ఫోన్‌లో రీఛార్జి చేసుకున్నట్లుగా ఈ మీటర్లకు ముందే ప్రజలు డబ్బులు చెల్లించే పరిస్థితి వస్తుందన్నారు. కేంద్ర ఆలోచనకు రాష్ట్ర ప్రభుత్వం ప్రశ్నించకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తోందని, ఇది ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. చంద్రబాబు హయాంలో విద్యుత్ ఛార్జీలు పెంచితే బషీర్ బాగ్ ఉదంతం ఎలా జరిగిందో అందరికీ తెలిసిందేనన్నారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉన్న రాజశేఖరరెడ్డి తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చారని, ఈ సంఘటన సీఎం జగన్ గుర్తుచేసుకోవాలని అన్నారు. కార్యక్రమానికి సిపిఎం చీరాల పట్టణ కార్యదర్శి ఎన్.బాబూరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సి.హెచ్.గంగయ్య, చీరాల పట్టణ కమిటీ నాయకులు ఎం.వసంతరావు, పి.కొండయ్య, ఎల్. జయరాజు, జనసేన నాయకులు గూడూరి శివారాంప్రసాద్, టిడిపి నాయకులు గజవల్లి శ్రీనివాసరావు, అఖిల భారత కిసాన్ నాయకులు సయ్యద్ బాబు, వత్తిదారుల సంఘం నాయకులు బుర్రి ఆంజనేయులు, పి.అనిల్, కె.రాజా, డివైఎఫ్ఐ నాయకులు కిరణ్, సిఐటియు నాయకులు సత్యమూర్తి, ఐ.వి.ప్రసాద్, కోటేశ్వరరావు, రమేష్ శివనాడియన్, ఇతర ప్రజా సంఘాల నాయకులు సవనం శ్యాంయుల్ పాల్గొన్నారు.

విలేకర్లపై దాడి హేయం : స్వామి

కొండపి : విలేకర్లపై దాడి హేయమని చర్యని కొండపి ఎమ్మెల్యే డాక్టర్ డోలా శ్రీ బాలవీరాంజనేయస్వామి అన్నారు. మండల పరిధిలోని మిట్టపాలెం గ్రామంలో గడప గడపకూ కార్యక్రమం సందర్భంగా టివి 5 ప్రతినిధిపై దాడి చేయడాన్ని ఎమ్మెల్యే స్వామి తీవ్రంగా ఖండించారు..

కదం సుబ్బమ్మకు ఘన నివాళి

ప్రజాశక్తి-దొనకొండ

ప్రజాశక్తి దొనకొండ విలేకరి కదం శ్రీనివాసులు మాతృమూర్తి కదం సుబ్బమ్మ(86) గుండెపోటుతో బుధవారం మృతి చెందింది. ఆమె మృతదేహాన్ని ప్రజాశక్తి గురువారం సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు.

కదం సుబ్బమ్మ (ఫైల్)

వాటర్ ప్లాంట్ ప్రారంభం

ప్రజాశక్తి మద్దిపాడు

ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు వైసిపి రాష్ట్ర కార్యదర్శి చుండూరి రవిబాబు తెలిపారు. మండల పరిధిలోని వెంకట రాజుపాలెంలో ఏర్పాటు చేసిన వాటర్ ప్లాంట్‌ను గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రవిబాబు తన సోదరుడు శ్రీనివాసరావు, తాను కలిసి తమ తాతయ్య చుండూరి హనుమయ్య, నాయనమ్మ వెంకమ్మ జ్ఞాపకార్థం రూ.6 లక్షల వ్యయంతో వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వాటర్ ప్లాంట్ ను చుండూరి రవిబాబు తండ్రి వెంకటేశ్వర్లు ప్రారంభించారు. అనంతరం దీన్ని పంచాయతీకి అప్పగించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచి బెజవాడ శ్రీరామ్ మూర్తి, ఎంపిటిసి దాసు, సొసైటీ అధ్యక్షుడు అయ్యన్న, మాజీ ఎంపిటిసి బెజవాడ వెంకటేశ్వర్లు, పాల్గొన్నారు.

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న వెంకటేశ్వర్లు

ఏకలవ్యుడుకు నివాళి

దర్శి : స్వయం కృషితో విలువిద్యను నేర్చుకున్న ఏకలవ్యుడు నేటి యువతకు ఆదర్శమని ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. ఎస్‌టి సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోనేటి శ్రీనివాసరావు అధ్యక్షతన మహర్షి ఏకలవ్యుడు జయంతి గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. . ఈ కార్యక్రమంలో లోకసాని రత్నం, సంఘసేవకులు జీవిరత్నం, మాజీ ఎంపిపి ఇత్తడి దేవ దానం, రాష్ట్ర దళిత సేన నియోజకవర్గ అధ్యక్ష కార్య దర్శులు మార్కు, ప్రేమ్ ఎకుమార్, వెంకటయ్య, బాబూరావు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, **PYRU SALINI** (Old Name) w/o **Challa Venugopal Reddy**, residing at Plot No.F2, Garden Towers, Mangamoor Donka, Ongole, Prakasam District, Andhra Pradesh, India -523001. I have changed my name from **PYRU SALINI** (Old Name) to **CHALLA KAVYA** (New Name). Henceforth I am being called as **CHALLA KAVYA** for all purposes.

CHANGE OF NAME

I, KANAKANALA SUNEETHA W/o.KANKANALA PRASAD(Old Name) resident at plot No.402,Suraksha Apartment, Ongole, Prakasam District,A.P. I Have Change my name from KANAKANALA SUNEETHA to KANKANALA SUNEETHA(New Name) w/o.KANKANALA PRASASD Hence forth i will be Know as KANKANALA SUNEETHA will be applicable for all purpose

మహారాజశ్రీ ఒకటవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో ఒంగోలు

OS No: 235/2019

ఆలపాటి జాన్సీలక్ష్మి ...వాది

వర్సెస్

కందిమళ్ళ రామాంజనేయులు ...ప్రతివాది

To

కందిమళ్ళ రామాంజనేయులు,
తండ్రి నారాయణస్వామి,
నివాసం డోర్ నెంబర్: 7-278 (6/1) సుజాతనగర్, ఫస్ట్ లైన్, ఒంగోలు, ప్రకాశం జిల్లా.

పై నెంబరు దావాలో పై కోర్టు వారు మీకు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపిననూ జారీ కానందున గౌరవ శ్రీ కోర్టు వారు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు జారీ చేయమని ఆర్డర్ వేసినారు. కావున మీరు వాయిదా రోజు తేది: 17-07-2023న ఉదయం 10:30 కి పై కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలియజేయగలరు లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియ జేయడమైనది.

// కోర్టు వారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
వద్దినేని రామమూర్తి
మారెళ్ల చంద్రశేఖర్
వాది తరపున న్యాయవాదులు, ఒంగోలు.
సెల్ నెంబర్ : 9701281549

బహిరంగ ప్రకటన

మా క్లయింట్ అయిన కొప్పోలు శ్రీనివాసులు, తండ్రి లేటు వెంకట్రావు, లాయరుపేట, ఒంగోలు ఇచ్చిన వివరముల మేరకు యావన్మందికి తెలియజేయునది.

ఈ క్రింది షెడ్యూలు దాఖల ఆస్థిలో మా క్లయింటుకు, అతని అన్నదమ్ములు అయిన కొప్పోలు వెంకట సుబ్బారావు మరియు కొప్పోలు వెంకట కృష్ణారావులకు సమాన వాటాలు కలవు. మా క్లయింటు అతని అన్నదమ్ముల వాటాలను కొనుగోలు చేయవలెనని నిశ్చయించుకొని వారి వద్ద నుంచి కొనుగోలు చేయుచున్నారు. ఈ విషయంలో గాని మరియు పై తెలిపిన మా క్లయింటు అన్నదమ్ములు ఎవరికైన బాకీ ఉన్నయెడల రెండు రోజులలో తెలియపరచవలసినది. లేనియెడల పై తెలిపిన వారిపై అప్పులు లేవని ఈ కొనుగోలుపై ఎలాంటి అభ్యంతరాలు లేవని తీర్మానించుకొని మా క్లయింటు కొనుగోలు చేయునని మరియు తరువాత వచ్చు అభ్యంతరములు మా క్లయింటును బద్ధగించవని తెలియ జేయుచున్నాము.

షెడ్యూలు

ఒంగోలు సబ్ రిజిస్ట్రారు, ఒంగోలు మున్సిపల్ కార్పొరేషన్, బొందిలి వారి వీధి, టి.ఎస్.నెంబరు:62, ఇంటి నెం: 16-1-28, 7 గదులు లేక 13 చరదపుమీ. ఇంటికి హద్దులు
తూర్పు: కొప్పోలు శ్రీనివాసులు ఇల్లు
దక్షిణం: జాయింట్ వరసందు
పడమర: చీమకుర్తి యానాదిశెట్టి ఇల్లు
ఉత్తరం: త్రిపురం శంకరరావు ఇల్లు

ఇట్లు
ఐ. మల్లికార్జునరెడ్డి,
ఐ. ఇన్దిర,
న్యాయవాదులు, ఒంగోలు,
సెల్: 9849147552

BEFORE THE HON'BLE DEPUTY REGISTRAR OF CHITS : ONGOLE
DISPUTE NO-116/2022

BETWEEN:
M/s Punnami Chit Funds Private Limited, DARSI Branch, Rep.by its (Foreman) ...DISPUTANT

Vs

2) PALLAKA SRINIVASA RAO, S/o RADHAIAH, aged about 60 years, R/o SANTHAPETA, Opp VETARNARY HOSPITAL, ONGOLE, PRAKASAM (Dt), IS WORKING AS A SENIOR ASSITANT STEP OFFIC, OLD RIMS, ONGOLE, PRAKASAM (DIST) CELL: 9849816865.

4) RAVELLA VENUGOPAL S/o VENKATA SUBBAIAH, aged about 60 years, H.NO: 1-7-162-58-745, OPP: UELENAM HOSPITAL, ONGOLE, PRAKASAM (DIST), PRESNT SHE WAS RSIDING H.NO: 21-30-320, GOPAL NAGAR, 6TH LINE, ONGOLE, PRAKASAM (DIST), CELL: 8639681476.

5) PARAMASANI KRISHNA VENI S/o RAMA SUBBA RAO, AGED ABOUT 40 YEARS, H.No: 42-1-178, KAMNEPALEM, PRAKASAM (DIST), CELL: 9052771114 ... OPPONENTS

PUBLICATION NOTICE

Please take notice that the Disputant instituted the above suit for recovery of a sum of Rs: 3,35,291/- with subsequent interest and costs and the matter stands posted to on 25-07-2023 at TIME 10:30 A.M for your appearance on the day you may appear personally before the Honourable Deputy Registrar of chits Ongole. AT 10:30 A.M. Failing witch the suit will be heard and determined in your absence Exparte As per Law.
Place:- Ongole

(BY DEPUTY REGISTRAR OF CHITS ORDER)

'హెరిటేజ్' కార్మికులకు న్యాయం చేయకుంటే ఆందోళన

ప్రజాశక్తి-భట్టిప్రోలు

భట్టిప్రోలులోని వెల్లటూరు రోడ్డులో గల హెరిటేజ్ పాల డైరీ కంపెనీని అర్థాంతరంగా మూసివేసి కార్మికులకు అన్యాయం చేస్తే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన చేపడతామని ఆ పార్టీ బాపట్ల జిల్లా కమిటి సభ్యులు టి కృష్ణమోహన్ అన్నారు. మూసివేత దిశగా హెరిటేజ్ కంపెనీ ఉందన్న సమాచారం ప్రతికల్లో రావటంతో సిపిఎం జిల్లా కమిటీ టీం గురువారం కంపెనీని సందర్శించి మేనేజరు బాషాను కలిసి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 20 ఏళ్లగా భట్టిప్రోలు ఏర్పాటు చేసిన హెరిటేజ్ కంపెనీలో అనేకమంది కార్మికులు పనిచేస్తున్నారని, అర్ధాంతరంగా మూసివేస్తే ఇక్కడ పనిచేసే కార్మికులు రోడ్డున పడే ప్రమాదం ఉందని అన్నారు. కార్మిక చట్టం ప్రకారం వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అవసరమైతే మండల తహశీల్దార్ ద్వారా జాయింట్ కమిటీ ఏర్పాటు చేసి న్యాయం చేయాలన్నారు. ఈ కంపెనీలో ప్యాకింగ్ సెక్షన్ను వేరే ప్రాంతానికి తరలిస్తున్నట్లు మేనేజరు చెప్పారని ఆ సెక్షన్లో ఉన్న కార్మికులను తాత్కాలికంగా తొలగిస్తున్నట్లుగా మేనేజరు చెప్పిన ప్రకారం కార్మికులకు న్యాయం జరిగి తీరాలని, అలకాకుంటే అన్ని రాజకీయ పార్టీలను కూడగట్టి కార్మికుల పక్షాన ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మురుగుడు సత్యనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వేములపల్లి వెంకట్రామయ్య ఉన్నారు.

హెరిటేజ్ కంపెనీలో సిపిఎం నాయకులు

ప్రమాదంలో గాయపడిన వ్యక్తి

వ్యక్తికి తీవ్ర గాయాలు

ప్రజాశక్తి-నాగులుప్పలపాడు

కుక్క అడ్డురావడంతో బైకు అదుపు తప్పి బోల్తాపడడంతో ఓ వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో గురువారం జరిగింది. అందిన వివరాల ప్రకారం.. పోతవరం గ్రామానికి చెందిన బెజవాడ సుబ్బారావు బైకుపై ఉప్పుగుండూరు వస్తున్నాడు. అయ్యప్ప దేవస్థానం సమీపంలోకి వచ్చేసరికి కుక్క అడ్డు వచ్చింది. దీంతో బైకు అదుపు తప్పి బోల్తాపడింది. సుబ్బారావు తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108 వాహనంలో ఒంగోలు ఆస్పత్రికి తరలించారు.

బాధిత కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహిస్తున్న సిఐటియు, ప్రజా సంఘాల నాయకులు

ఆ విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకోవాలి

కార్మిక సంఘాల నేతల డిమాండ్

ప్రజాశక్తి-రేపల్లె

పట్టణంలో విద్యుత్ పనికి వచ్చి ప్రమాదంలో చనిపోయిన కొమరాబత్తిని విష్ణువర్ధన్ (నితిన్) మరణంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన విద్యుత్ అధికారులపై చర్యలు తీసుకొని, బాధిత కుటుంబానికి 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని, కార్మిక సంఘాలు, బంధువులు, ప్రజాసంఘాల నేతలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా హాస్పటల్ వద్ద మృతదేహాన్ని సందర్శించారు. అనంతరం జరిగినా సమావేశంలో సిఐటియు బాపట్ల జిల్లా అధ్యక్షులు సిహెచ్ మణిలాల్, జై భీమ్ పార్టీ రేపల్లె నియోజకవర్గం కన్వీనర్ డి రమేష్ రామ్ జీ మాట్లాడుతు విద్యుత్తు అధికారులకు నిర్లక్ష్యం వల్ల 20 సంవత్సరాల బాబు చనిపోవడం కేవలం విద్యుత్ అధికారుల అసమర్థతే కారణమని మండిపడ్డారు. ఈ ఘటనపై విద్యుత్ అధికారులు స్పందించకపోవడంతో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. బాధితుడికి న్యాయం చేయడం కోసం విద్యుత్ డిపార్ట్మెంట్ యొక్క మరమ్మతుల నేపథ్యంలో పనికి వచ్చిన అతనికి రక్షణ కల్పించాల్సిన విద్యుత్ అధికారులే విద్యుత్ స్తంభం మీద పనిచేస్తున్నప్పుడు విద్యుత్ సప్లై ఇచ్చి, అతని ప్రాణం పోవడానికి బాధ్యులైనారు. కావున ఈ ఘటన మొత్తానికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వం జిల్లా స్థాయి అధికారులు స్పందించి 25 లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రైవేట్ ఎలక్ట్రికల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, 5వ వార్డ్ కౌన్సిలర్ నీల. లక్ష్మణబాబు, బంధుమిత్రులు, కోళ్లపాలెం గ్రామస్తులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

సంక్షేమ విద్యార్థులకు సదుపాయాలు కల్పించాలి

సీనియర్ సివిల్ జడ్జి బాబు నాయక్

ప్రజాశక్తి-పంగులూరు

సంక్షేమ విద్యార్థులకు ప్రభుత్వం సరైన సదుపాయాలు కల్పించి వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దాలని అద్దంకి సీనియర్ సివిల్ జడ్జి బి బాబు నాయక్ అన్నారు. గురువారం ముప్పవరంలోని సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహాన్ని ఆయన తనిఖీ చేశారు. అక్కడ ఉండిన వంటకాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హాస్టల్లో చదివిన అనేకమంది ఉన్నత స్థానాలకు వెళ్లారని, ప్రభుత్వం అందించే సదుపాయాలను విద్యార్థులు అందిపుచ్చుకొని మంచి స్థాయికి చేరాలన్నారు. ప్రతి విద్యార్థికి విద్య ప్రాథమిక హక్కు అని తెలుసుకోవాలన్నారు. విద్యార్థులకు ప్రాథమిక హక్కుల గురించి వాటి ఉపయోగాలు గురించి ఆయన వివరించారు. విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలను కల్పించాలని వారికి సూచించారు. అంతకుముందు హాస్టల్లో న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం చంద్రశేఖర్, న్యాయవాదులు శ్రీను, గృహలక్ష్మి, కృష్ణయ్య, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

బైకులు ఢీకొని వ్యక్తి మృతి

ప్రజాశక్తి-అద్దంకి

మృతి చెందిన రాయిని పెద్దబ్బాయి

రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ఒకే బైకుపై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన జరిగింది. వివరాల ప్రకారం.. పంగులూరు మండలం రేణింగవరం గ్రామానికి చెందిన చెందిన రాయిని పెద్దబ్బాయి(50) తన స్నేహితునితో కలిసి ఒకే బైకుపై సింగరకొండ రోడ్డు నుంచి పట్టణంలోకి వస్తున్న సమయంలో ద్వారకా నగర్ వద్ద బుధవారం రాత్రి ప్రమాదం జరిగింది. క్షతగాత్రులను 108 వాహనంలో పెద్దబ్బాయిని ఒంగోలు రిమ్స్‌కు తరలించగా గురువారం ఉదయం మతి చెందినట్లు 108 ఉద్యోగులు తెలియజేశారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యుత్ షాక్‌తో యువకుడు మృతి

ప్రజాశక్తి-రేపల్లె

విద్యుత్ షాక్‌తో యువకుడు దుర్మరణం చెందిన సంఘటన పట్టణంలో జరిగింది. వివరాల ప్రకారం.. భట్టిప్రోలు మండలం కోళ్లపాలెం గ్రామానికి చెందిన కోమరబత్తుని నితిన్(20) కాంట్రాక్టు విద్యుత్ వర్కర్‌గా పని చేస్తున్నాడు. గురువారం సాయంత్రం పట్టణంలోని 5వ వార్డులో విద్యుత్ పోల్స్‌కు లైన్ లాగుతున్న క్రమంలో షాక్ తగిలింది. దీంతో అక్కడికక్కడే మృతి చెందాడు. నితిన్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సంపూర్ణ పోషణ అందేనా?

పెరిగిన ధరలతో అదనపు భారం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు బలవర్ధకమైన ఆహారం అందించేందుకు ప్రభుత్వం అన్ని కార్యక్రమాలు చేపడుతున్నా క్షేత్రస్థాయిలో చాలాచోట్ల వారికి పౌష్టికాహారం అందడం లేదు. కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో అయితే పాలు కూడా పంపిణీ చేయడం లేదు. ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని, మెనూ ప్రకారం ఆహారం అందించాలంటే భారంగా ఉంటోందని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

జిల్లా వ్యాప్తంగా..

జిల్లా వ్యాప్తంగా 38 మండలాల్లో అంగన్‌వాడీ సేవలు అందుతున్నాయి. మొత్తం 2903 అంగన్‌వాడీ కేంద్రాలు న్నాయి. వాటిలో 0–3 సంవత్సరాలలోపు చిన్నారులు 88,901 మంది, మూడు నుంచి ఆరేళ్లలోపు చిన్నారులు 57,108 మంది, గర్భిణీలు 15,540 మంది, బాలింతలు 14,379 మంది ఉన్నారు. అలాగే యర్రగొండపాలెం అంగన్‌వాడీ ప్రాజెక్టు పరిధిలో యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం మండలాలు ఉన్నాయి. ఈ మూడు మండలాల్లో కలిపి 248 అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిలో 0–3 సంవత్సరాలు లోపు చిన్నారులు 8941 మంది, 3–6 సంవత్సరాలు లోపు చిన్నారులు 7194 మంది, గర్భవతులు 1764 మంది, బాలింతలు 1554 మంది ఉన్నారు.

ప్రస్తుతం అందిస్తున్న మెనూ ఛార్జీలు..

సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా గత సంవత్సరం జూన్ వరకు మూడు నుంచి ఆరేళ్ల లోపు చిన్నారులకు ఒక్కొక్కరికి రూ. 2.10 చొప్పున ఇచ్చే వారు. గర్భిణీలు, బాలింతలకు ఒక్కొక్కరికి రూ. 4.50 ఇచ్చేవారు. ఆ చార్జీలను గతేడాది జూలైలో పెంచారు. పెంచిన తర్వాత సంపూర్ణ పోషణ పథకంలో భాగంగా మూడు నుంచి ఆరేళ్ళ పిల్లలకు రూ. 2.30, గర్భిణీలు, బాలింతలకు రూ. 5.77 వస్తోంది. అదే సంపూర్ణ పోషణ ప్లస్ కేటగిరీలో అయితే మూడు నుంచి ఆరేళ్ళ పిల్లలకు రూ. 2.10, గర్భిణీలు, బాలింతలకు రూ. 5.77 వస్తోంది. ఈ డబ్బుల ప్రకారం ఆహారం అందించడం భారంగా ఉంటోందని కార్యకర్తలు వాపోతున్నారు.

బండ బాదుడు..

గ్యాస్ సిలెండర్ ధర ప్రస్తుతం దాదాపు రూ. 1.200లకు పెరిగింది. మిగిలిన సరుకులు ఇస్తున్నా అవి సరిపోవడం లేదని సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రతి నెలా సరిపడా బడ్జెట్ రాకపోవడంతో ఇబ్బంది పడుతున్నామని చెబుతున్నారు. పెరిగిన ధరలను దృష్టిలో పెట్టుకుని ఛార్జీలు పెంచాలని కోరుతున్నారు.

మెనూ పాటించకపోతే చర్యలు

ఎం పద్మావతి, సిడిపిఓ, యర్రగొండపాలెం

అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులు, గర్భిణులు, బాలింతలకు సంబంధించి ప్రభుత్వం విడుదల చేసిన మెనూను కార్యకర్తలు కచ్చితంగా అమలు చేయాలి. క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రతి కేంద్రంలోనూ అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నాం. నిత్యావసర, కూరగాయల కోసం ఇచ్చే ధరలను గతేడాదే పెంచారు. మళ్లీ ఎప్పుడు పెంచుతారో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాల్సి ఉంది. సిబ్బంది అవకతవకలకు పాల్పడితే చర్యలు తప్పవు.

ఫుడ్ సైన్స్ టెక్నాలజీతో అపార అవకాశాలు

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఫుడ్ సైన్స్ టెక్నాలజీతో అపార అవకాశాలు ఉన్నాయని బాపట్ల ఫుడ్ సైన్స్ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ వై రాధ తెలిపారు. బాపట్ల కళాశాలలోని ఆమె కార్యాలయంలో విలేకరులతో ఆమె మాట్లాడుతూ టెక్నాలజీ కోర్సు అభ్యసించిన వారికి ఆహార అనుబంధ రంగాల్లో అపార అవకాశాలు ఉన్నాయని, భారతదేశంలోనే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఈ కోర్సు అభ్యసించిన విద్యార్థులకు మెండుగా ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని అన్నారు. మంచి జీతాలతో పాటు సుస్థిరమైన జీవితం లభిస్తుందని పేర్కొన్నారు. ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లు, ప్రొడక్షన్, క్వాలిటీ కంట్రోల్ ఆఫీసర్లుగా, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లుగా రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలకు కొలువుల అవకాశాలు ఉన్నాయన్నారు. ప్రభుత్వ పథకాల ద్వారా సొంతంగా పరిశ్రమలు ప్రారంభించవచ్చని అన్నారు. విద్య పూర్తి అయ్యాక దేశ విదేశాల్లో ఎందరో తమ కళాశాల విద్యార్థులు అధ్యాపకులుగా స్థిరపడుతున్నారని చెప్పారు. బాపట్ల డాక్టర్ ఎన్టీఆర్ ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాలలో బీటెక్ నాలుగు సంవత్సరాల కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఇంటర్మీడియట్ టెన్ ప్లస్ టు పూర్తి చేసిన ఎంపిసి, బైపిసి పూర్తి చేసి, ఏపీ-ఈఏపిసెట్ ఈటిలో పొందిన ర్యాంకు ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈ నెల 31 నుంచి వెబ్ ఆప్షన్స్ ప్రారంభమవుతాయని అన్నారు. ప్రసిద్ధిగాంచిన తమ కళాశాలలో విద్యార్థులు విద్యనభ్యసించేందుకు పోటీ పడతారని అన్నారు. ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థులు తమ కళాశాలను వెబ్ ఆప్షన్ ద్వారా ఎంపిక చేసుకోవాలని కోరారు. తమ కళాశాలలో పూర్తిస్థాయిలో ప్రయోగశాలలు ఉన్నాయని అన్నారు. కళాశాలలో విద్యను పూర్తి చేసిన విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో ఎన్నో విశ్వవిద్యాలయాల్లో ఫెలోషిప్‌కు ఎంపికయ్యారని అన్నారు. మల్టీనేషన్ కంపెనీలో మంచి జీతంతో ఉద్యోగాలు సంపాదించారని తెలిపారు.

వనజాక్షమ్మకు సిపిఎం నివాళి

ప్రజాశక్తి-చీరాల

సిపిఎం చీరాల పట్టణ కమిటీ సభ్యులు, సీనియర్ కార్యకర్త కామ్రేడ్ డాకా నాగవరప రెడ్డి తల్లి డాకా వనజాక్షమ్మ(90) ఈ నెల 19 తేదీన మృతి చెందారు. ఈ సందర్భంగా ఆమె సంతాప సభ గురువారం ఆమె స్వగ్రామం పందిళ్లపల్లిలో జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రాష్ట్ర నాయకులు జాల అంజయ్య పాల్గొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి పార్టీ ఉద్యమం నుంచి నారపరెడ్డి తండ్రి కీలకంగా పని చేశారని నారపరెడ్డి మాతృమూర్తి వనజాక్షమ్మ ఆయనకు ఎంతగానో సహకరించే వారిని గుర్తు చేశారు. నారపరెడ్డి రిటైర్డ్ లెక్చరర్‌గా వారి అడుగుజాడల్లో నడవడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య, ఎన్ బాబురావు, పి కొండయ్య, జయరాజు, వసంతరావు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో బక్రీద్

- బాపట్ల జిల్లాలో ముస్లింల సామూహిక ప్రార్థనలు
- కిటకిటలాడిన మసీదులు, ఈద్గాలు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల జిల్లాలో బక్రీద్ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పలు ప్రాంతాల్లో సామూహిక ప్రార్థనలతో ఈద్గాలు, మసీదులు కిక్కిరిసిపోయాయి. ముస్లింలు పెద్దఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. త్యాగానికి ప్రతీకగా పేర్కొనే పవిత్ర బక్రీద్ వేడుకలు బాపట్ల జిల్లాలో ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని బాపట్ల, రేపల్లె, చీరాల, పర్చూరు, అద్దంకి ప్రాంతాల్లోని ఈద్గాల్లో ముస్లింలు సామూహిక ప్రార్థనలు నిర్వహించారు. జిల్లా కేంద్రం బాపట్లలోని ఇస్లాంపేట ఈద్గా, జమేదారు పేట ఈద్గాల్లో, పలు మసీదుల్లో వేలాది మంది ముస్లింలు ఈద్ ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఉదయం 7 గంటల నుంచి ప్రత్యేక ప్రార్థనలు ప్రారంభమయ్యాయి. బాపట్లలోని అంజుమన్ కమిటీ ఆధ్వర్యంలో ఇస్లాంపేట ఈద్గాలో పెద్దఎత్తున ప్రార్థనలకు ఏర్పాట్లు చేశారు. మండల కేంద్రం కర్లపాలెంలోని పాత ఊరు, కొత్త ఊరు, చందోలు లోని పలు మసీదులు, ఈద్గాల్లో బక్రీద్ ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మతపెద్దలు బక్రీద్ విశిష్టతను వివరించారు. జిల్లాలోని ముస్లిములకు కలెక్టర్ రంజిత్ బాషా బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో పండుగ జరుపుకోవాలని ఆకాంక్షించారు. జిల్లాలో బక్రీద్ పండుగను పురస్కరించుకొని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ ఆధ్వర్యంలో ఎక్కడా ఎటువంటి సమస్యలు తలెత్తకుండా మసీదులు, ఈద్గాల వద్ద గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

కర్లపాలెం పాతూరు ఈద్గాలో ఈద్ ప్రార్థనలు

మేదరమెట్లలో ప్రార్థనలో ముస్లిములు

నిజాంపట్నంలో ముస్లిముల ప్రార్థనలు

ఇంకొల్లు రూరల్: బక్రీద్ పండుగను ఇంకొల్లు మండలంలోని ముస్లిములు ఘనంగా నిర్వహించుకున్నారు. ఇంకొల్లు జామియా మసీదు, అక్సా మసీదు, మక్కా మసీదు, ఈద్గా వద్ద సామూహిక ప్రార్థనలు జరుపుకున్నారు. అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకొని పండుగ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఇంకొల్లు మండలంలోని గంగవరం జానీ ప్యారి మసీదులో, ఇడుపులపాడు, పావులూరు, నాగండ్లలో ముస్లిములు ప్రత్యేక ప్రార్థనలు జరుపుకున్నారు.

మేదరమెట్ల: మేదరమెట్లలోని ఈద్గా వద్దకు బక్రీద్ పండుగ సందర్భంగా నలు మూలల నుంచి ముస్లిములు చేరుకొని అల్లాను ప్రార్థించారు. ఈ పండుగ సందర్భంగా కరుణ, సహాయం, సహకారం, ప్రేమ వంటి లక్షణాలను పుణికి పుచ్చుకొని, లేనివారికి ఉన్న దానిలో ఎంతో కొంత దానం చేయాలని బోధనలలో తెలిపారు. అనంతరం ముస్లిం సోదరులంతా ఆలింగన చేసుకొని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో హబీబుల్లా, ఉమ్మడి ప్రకాశం ముస్లిం మైనారిటీ సంక్షేమ సంఘ ఉపాధ్యక్షులు సర్దార్ ఖాన్, రసూల్, భాషా మరి కొందరు ముస్లిములు పాల్గొన్నారు.

నిజాంపట్నం: త్యాగానికి ప్రతీకగా జరుపుకునే పవిత్ర బక్రీద్ పండుగ వేడుకలను గురువారం ముస్లిములు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకుంటున్నారు. నిజాంపట్నం మండల పరిధిలోని నిజాంపట్నం, దర్వేష్ పాలెం, ఎక్స్ మిలట్రీ కాలనీ, బావాజీపాలెం, కోమరవోలు, అడవులదీవి తదితర గ్రామాల్లోని ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ముస్లిములు నూతన వస్త్రాలు ధరించి ఉదయాన్నే ఈద్గాల వద్దకు చేరుకుని ప్రత్యేక నమాజ్ ప్రార్థనలు నిర్వహించారు. త్యాగానికి ప్రతీకగా నిలిచే బక్రీద్ పండుగ విశిష్టతను ముస్లిం మతపెద్దలు వివరించారు. నమాజ్ అనంతరం ఒకరినొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. స్తోమతకు తగ్గట్టు పేదలకు డబ్బులు, వస్త్రాలు దానం చేసి మానవత్వం చాటుకున్నారు. అనంతరం ఇళ్లవద్ద పొట్టేళ్లను ఖుర్బానీ చేసి పేదలకు పంపిణీ చేశారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న అంగన్‌వాడీలు

10,11 తేదీల్లో అంగన్‌వాడీల ధర్నా

ప్రజాశక్తి-బాపట్ల: ఐసిడిఎస్‌కు బడ్జెట్ పెంచి అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలని జులై 10, 11 తేదీల్లో జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగుతున్నట్లు అంగన్‌వాడీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేఖ అన్నారు. గురువారం బాపట్ల సిఐటియు కార్యాలయంలో ధర్నా గోడ ప్రతులను అంగన్‌వాడీ కార్యకర్తలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేఖ మాట్లాడారు. తెలంగాణ కన్నా అంగన్‌వాడీలకు అదనంగా వేతనాలు పెంచాలి. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటి అమలు చేయాలి. మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మార్చాలి. హెల్పర్ల ప్రమోషన్లుకు వయస్సు 50 యేళ్లు పెంచాలి. ప్రీ స్కూల్ బలపేతం చేయాలి. అంగన్‌వాడీ చిన్నారులకు అమ్మఒడి, యూనిఫాం ఇవ్వాలి. సర్వీసులో ఉండి చనిపోయిన కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. బీమా అమలు చేయాలి. డిమాండ్ల సాధనకై 10,11 తేదీల్లో జరిగే ధర్నా కార్యక్రమానికి అంగన్‌వాడీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అంగన్‌వాడీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

సుందరయ్య భవన్లో గోడ పత్రికలను ఆవిష్కరిస్తున్న దశ్యం

పోస్టర్లను ఆవిష్కరించిన నాయకులు

ప్రజాశక్తి-అద్దంకి: అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జులై 10,11 తేదీలలో 36 గంటల ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఈ సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్లో గురువారం గోడ పత్రికలను సిఐటియు ప్రధాన కార్యదర్శి మజుందార్, సిఐటియు మండల అధ్యక్ష కార్యదర్శులు జి శారద, జి వెంకటరావు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ కన్నా జీతం పెంచాలని సుప్రీమ్ కోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ అమలు చేయాలని, రాజకీయ జోక్యం అరికట్టాలని, సర్వీసులో ఉండి చనిపోయిన వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని, 2017 నుంచి పెండింగ్‌లో ఉన్న టిఏ బిల్లులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సాధన కోసం 10వ తేదీ 11వ తేదీ బాపట్లలో జరిగే 36 గంటల ధర్నాను జయప్రదం చేయాలని సిఐటియు యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు జి శారద, జి వెంకట్రావు కోరారు.

గడప గడపకూ కార్యక్రమంలో పాల్గొన్న ఎంపీ మోపిదేవి

చెరుకుపల్లిలో రెండో రోజు గడప గడపకూ

ప్రజాశక్తి-చెరుకుపల్లి: చెరుకుపల్లిలో రెండో రోజు గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు పాల్గొని ప్రజా సమస్యలు తెలుసుకున్నారు. సిసి రోడ్లు కావాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని, డ్రైనేజీ సమస్య తీర్చాలని, పలు సమస్యలను ప్రజలు మోపిదేవి దృష్టికి తీసుకురాగా ఆయన వీలైనంత త్వరగా సమస్యలు అన్ని తీరుస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దేవరకొండ వాణి, జడ్పిటిసి సభ్యులు మర్రివాడ వెంకట పావని ప్రసాద్, ఎంపీపీ రత్నప్రసాద్, చేనో కోటేశ్వరరావు, కామినేని కోటేశ్వరరావు, బండారు రామారావు, రావూరి శివ నాగేశ్వరరావు, చీరాల ప్రసాద్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

టిడిపి నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

పేదలను ధనికులను చేయడమే చంద్రబాబు లక్ష్యం

టిడిపి నేతలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్

ప్రజాశక్తి-సంతమాగులూరు

పేదలను ధనికుల్ని చేయాలన్నదే టిడిపి అధినేత చంద్రబాబు లక్ష్యమని అద్దంకి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ తెలిపారు. గురువారం మండలంలోని పుట్టావారిపాలెం అడ్డ రోడ్డు గ్రామ సమీపంలో ఉన్న ఎమ్మెల్యే అతిథి గృహంలో, బల్లికురవ మండలం కొప్పెరపాడు, కూకట్లపల్లి, వెలమవారిపాలెం, కొత్తూరు గ్రామాల నేతలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మహానాడులో నారా చంద్రబాబునాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారెంటీ టిడిపి ప్రిలిమినరీ మినీ మేనిఫెస్టోని ఇంటింటికీ వెళ్లి వివరించాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ, జగన్‌రెడ్డి పాలనలో చేయడానికి పనిలేదు, సరైన సంపాదన లేదని అన్నారు. ధరలు చూస్తే కరెంటు బిల్లు నుంచి కూరగాయల వరకు అన్నింటి మీద రేట్లు పెరగడంతో సామాన్య ప్రజల బ్రతుకు భారంగా మారిందన్నారు. ఆడబిడ్డల్ని మహాశక్తిగా రూపొందించేందుకు మహాశక్తి పథకం, ఏడాదికి ఉచితంగా మూడు గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం, 18 నుంచి 59 ఏళ్ల వయసు కలిగిన మహిళలకు నెలకు 1500 రూపాయలు, ఇంట్లో ఎంతమంది చదువుకునే పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం కింద ఏడాదికి 15 వేల రూపాయలు, యువతకు 3,000 నిరుద్యోగ భతి, 20 లక్షల ఉద్యోగాల భర్తీ, రైతులకు ఏడాదికి 20 వేల రూపాయలు, బీసీల రక్షణకు ప్రత్యేక చట్టం, ప్రతి ఇంటికి కుళాయి ద్వారా మంచినీరు, పూర్ టు రిచ్ పేరుతో పేదల్ని ధనికులుగా చేసేందుకే మేనిఫెస్టోని రూపొందించారని నేతలకు, కార్యకర్తలకు వివరించారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కూలి డబ్బులు జమ కావడం లేదు

ప్రజాశక్తి-మేదరమెట్ల

కోరిశపాడు మండలంలోని ఎర్రబాలెం గ్రామంలో ఉపాధి హామీ పనిచేస్తున్న కూలీలతో జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు మోండ్రు ఆంజనేయులు గురువారం వారితో మాట్లాడి సమస్యలను గురించి తెలుసుకున్నారు. దీనిలో భాగంగా చేసిన కూలి డబ్బులు జమ కావడం లేదని, సుమారు 6 వారాల నుంచి కూలి డబ్బులు ఇవ్వడం లేదని, రెండు పూటలా పని చేయడం ఇబ్బందిగా ఉందని కూలీలు తెలిపారు. స్లిప్పుల విధానం లేకపోవడం వల్ల ఇబ్బంది పడుతున్నామని, అనేక అలవెన్సులు రద్దు చేయటం వల్ల నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న వ్యకాస నాయకులు

బ్లడ్ కాంపోనెంట్స్ స్టోరేజ్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి-రేపల్లె

ప్రభుత్వ వైద్యశాలలోని రెడ్‌క్రాస్ బ్లడ్ బ్యాంక్‌లో బ్లడ్ కాంపోనెంట్స్ స్టోరేజ్ సెంటర్‌ను రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని దానాల్లో కల్లా రక్తదానం గొప్పదని అన్నారు. రక్తదానం ప్రాణాలను నిలుపుతుందని అన్నారు. యువత రక్తదానానికి ముందు రావాలని కోరారు. రెడ్‌క్రాస్ అందిస్తున్న సేవలు ప్రశంసనీయమని, మానవతా దకృథంతో సేవలందిస్తున్నాయి తెలిపారు. రేపల్లె ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్ వసంతం వీర రాఘవయ్య మాట్లాడుతూ బ్లడ్ కాంపోనెంట్స్ స్టోరేజ్ సెంటర్‌కు దీనికి అవసరమైన యంత్ర సామగ్రి, అవసరమైన లైసెన్సులు వచ్చాయన్నారు. బ్లడ్ కాంపోనెంట్ స్టోరేజ్ రావటంతో రక్తంలోని లిక్విడ్‌లను, సెల్స్‌ను వేరుచేసి రక్త కణాలను భద్రపరిచే వీలుంటుందని చెప్పారు. రక్తం అవసరమైన క్షతాగాత్రునికి రక్తం కాకుండా సెల్స్ అందించటంతో దుష్ప్రభావాలు చోటు చేసుకోవన్నారు. తీరప్రాంత ప్రజలకు బ్లడ్ బ్యాంక్ సేవలను మరింత మెరుగ్గా అందించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు, బాపట్ల అర్బన్ ఏరియా డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ దేవినేని మల్లికార్జునరావు, హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ వైస్ చైర్మన్ వేజెండ్ల పూర్ణానంద్ ప్రభుత్వ వైశాల్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుధాకర్, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది, ప్రభుత్వ వైద్యశాల సిబ్బంది, రోటరీ క్లబ్ సభ్యులు సక్సేన తదితరులు పాల్గొన్నారు.

బ్లడ్ కాంపోనెంట్స్ స్టోరేజ్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకట రమణారావు

ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే వ్యాధి ప్రబలింది

- సిపిఎం జిల్లా కార్యదర్శి హనీఫ్
- కిడ్నీ బాధితులకు పరామర్శ

బాధితులతో మాట్లాడుతున్న హనీఫ్

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని దివాకరపురం కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితులను సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్ గురువారం పమార్శించారు. ఈ సందర్భంగా హనీఫ్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణం గానే దివాకరపురంలో కిడ్నీ వ్యాధి ప్రబలినట్లు తెలిపారు. 15 సంవత్సరాల క్రితమే దివాకపురంలోని నీటిని తాగితే కిడ్నీ, కేన్సర్, గుండె, చర్మవ్యాధులు వస్తాయని హైదరాబాద్‌కు చెందిన నిమ్స్ వైద్యశాల మాజీ డైరెక్టర్ రాజారెడ్డి సూచించారు. అప్పట్లోనే జెవివి, యుటిఎఫ్ నాయకులు ఇంటింటికీ తిరిగి సర్వే చేసి నీటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. నీటిలో అనేక విష రసాయనాలు ఉన్నట్లుగా నిర్ధారణ అయిందన్నారు. సిపిఎం కృషి మూలంగా అప్పట్లో సాగర్ నీటిని పైపులైన్ ద్వారా పిసిపల్లి మండలంలోని దివాకరపురంకు నీటిని సరఫరా చేసినట్లు తెలిపారు. సాగర్ నీరు సరఫరా చేసినంత కాలం ఎలాంటి వ్యాధులు రాలేదు. ఆ తరువాత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పైపులైన్ ద్వారా నీరు సరఫరా నిలిచిపోనట్లు తెలిపారు. గ్రామంలోని ఆర్‌ఒ ప్లాంటు కూడా పడినట్లు తెలిపారు. దీంతోకిడ్నీ వ్యాధి ప్రభలినట్లు ఆయన తెలిపారు. ప్రజలు రోగాల బారీన పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోక పోవడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించిన సాగర్ సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం డయాలసిస్ చేయించుకుంటున్న వేమూరి నరసింహంను ఆయన పరామర్శించారు. మాలకొండయ్య, పోలినేని సుబ్బయ్య, చిన్ననాగయ్య, సిహెచ్.పెద్దఅంకయ్య, కాకర్ల మాలకొండయ్య తమ గోడును సిపిఎం నాయకుల వద్ద విన్నవించుకున్నారు.

కరణం వరమ్మకు నివాళి

వరమ్మ చిత్రపట్టం వద్ద నివాళుర్పిస్తున్న నాయకులు

ప్రజాశక్తి-పిసిపల్లి

మండల పరిధిలోని వెంగళాయపల్లి గ్రామంలో ఐద్వా ఒంగోలు పట్టణ కార్యదర్శి ఆదిలక్ష్మి తల్లి కరణం వరమ్మ దశదిన కర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పాల్గొని వరమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. నివాళులర్పించిన వారిలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎస్‌డి.హనీఫ్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జివి.కొండారెడ్డి, ఎస్‌కె.మాబు, చీకటి శ్రీనివాసులు, సిఐటియు జిల్లా నాయకులు పి.కల్పన, ప్రజాశక్తి ఒంగోలు ఎడిషన్ మేనేజర్ ఎంఎల్‌వి .ప్రసాదరావు, జిల్లా సర్క్యులేషన్ ఇన్‌ఛార్జి ఎ.బ్రహ్మయ్య, కనిగిరి డివిజన్ ఇన్‌ఛార్జి వై.కొండలరావు, ఒంగోలు నగర అభివృద్ధి కమిటీ నాయకులు బి.ముసలారెడ్డి, డివైఎఫ్ఐ నాయ కుడు బాబు, సిఐటియు నాయకుడు వెంకటరావు, జెవివి నాయకులు కరణం గంగయ్య, టిడిపి మండల అధ్యక్షుడు వేమూరి రామయ్య ఉన్నారు.

అర్హుల తలుపు తట్టేందుకే 'జగనన్న సురక్ష'

ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా వెంకట రాంబాబు

ప్రజాశక్తి - గిద్దలూరు

ప్రజల తలుపు వారికి మంచి చేయడం కోసమే జగనన్న సురక్ష పథకం ముఖ్యఉద్దేశ్యమని ఎమ్మెల్యే అన్నా రాంబాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే రాంబాబు మాట్లాడారు. జగనన్న సురక్ష పథకం ద్వారా 11 రకాల సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు తెలిపారు. పేదలకు ప్రభుత్వమే ప్రభుత్వ సేవలు, ప్రభుత్వ పథకాలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వ ఉద్యోగులు, వాలంటీర్లు, ప్రజా ప్రతినిధులు, గహ సారధులు నేరుగా లబ్ధిదారుల దగ్గరకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరించనున్నట్లు తెలిపారు. జగనన్న సురక్ష పథకం ద్వారా చాలా సంవత్సరాలుగా వివిధ కారణాల చేత పొందలేని ధ్రువీకరణ పత్రాలు ఇప్పుడు పొందవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్ ఆర్‌డి. రామకష్ణ, జడ్‌పిటిసి బుడతా మధు సూదన్ యాదవ్, డాక్టర్ భూమా బాలనరసింహ రెడ్డి, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

జడ్‌పి చైర్‌పర్సన్ బూచేపల్లి చొరవతో

తీరిన విద్యార్థుల కష్టాలు

ప్రజాశక్తి కథనానికి స్పందన

ప్రజాశక్తి- కురిచేడు

కురిచేడు మండలం గంగదొనకొండ గ్రామం నుంచి దాదాపు రెండు వందల మంది విద్యార్థులు హై స్కూల్ విద్యన భ్యసించడానికి పొట్లపాడులోని స్కూల్‌కు కాలినడన వెళ్లేవారు. విద్యార్థుల సమస్య గురించి ప్రజాశక్తి దినపత్రికలో చదువుకోవాలంటే రెండు కిలోమీటర్లు నడవాల్సిందే అనే శీర్షికతో గతంలో ఓ కథనం ప్రచురితమైంది. ఈ కథనాన్ని గురించి గ్రామస్తులు జిల్లా పరిషత్ చైర్మన్ వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో వారు స్పందించిన గంగదొనకొండ నుంచి పొట్లపాడు వరకూ విద్యార్థులకు కోసం బస్సు నడపాలని ఆర్‌టిసి రీజినల్ మేనేజర్‌కు సూచించారు. స్పందించిన ఆర్‌ఎం, పొదిలి ఆర్‌టిసి డిపో మేనేజర్ సుందరం కురిచేడు నుంచి గంగదొనకొండ-పొట్లపాడు రూటును మంగళవారం పరిశీలించారు. బుధ వారం నుంచి గంగదొనకొండ, పొట్లపాడుకు పొదిలి డిపోకు చెందిన ఆర్‌టిసి బస్సు సర్వీస్‌ను బుధవారం ప్రారంభించారు. ఈ బస్సు ఉదయం 7 గంటలకు గంగదొనకొండ నుంచి బయలు దేరి పొట్లపాడు చేరుకుంటుంది. సాయంత్రం 5 గంటలకు పొట్లపాడు నుంచి గంగదొనకొండకు చేరుతుందని పొదిలి డిపో మేనేజరు తెలిపారు. బస్సు ఏర్పాటుకు కృషి చేసిన జడ్‌పి చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి మాజీ ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాదరెడ్డి, ఆర్‌టిసి అధికారులకు గంగ దొనకొండ గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజల కల నెరవేరుతుంది

ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

శంకుస్థాపనలో ఎమ్మెల్యే నాగార్జున రెడ్డి

ప్రజాశక్తి-పొదిలి

నాలుగు దశాబ్దాలుగా పొదిలి ప్రాంత ప్రజలు కన్న కలలు తర్వలో నెరవేరనున్నట్లు మార్కాపురం ఎమ్మెల్యే కుందురు నాగార్జున రెడ్డి తెలిపారు. పొదిలి పెద్దచెరువు అలుగు సమీపంలోని అక్కచెరువు రోడ్డు వద్ద దర్శి సాగర్ కాలువ నుంచి నీటిని మళ్లించే పనులకు గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు పాదయాత్ర సందర్భంగా పొదిలికి వచ్చినప్పుడు స్థానికులు 40 సంవత్సరాలుగా సాగు, తాగు నీరు లేవు, చెరువులకు సాగర్ నీరు నింపాలని కోరినట్లు తెలిపారు. అందులో భాగంగా చెరువులను సాగర్‌నీటితో నింపే పథకానికి ముఖ్యమంత్రి నిదులు మంజూరు చేసినట్లు తెలిపారు. 40 ఏళ్ల కల నెరవేరేందుకు వైవి.సుబ్బారెడ్డి, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాస రెడ్డి, నాయకులు జలయజ్ఞం పేరుతో ఇచ్చిన హమీలు, కృషి ఫలించినట్లు తెలిపారు. తొమ్మిది నెలల్లో పనులు పూర్తి చేసి ముఖ్యమంత్రి జగన్‌ను చేతుల మీదుగా పథకాన్ని ప్రారంభిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా నీటి పారుదలశాఖ ఎస్‌ఇ కె.లక్ష్మి రెడ్డి, ఎఒ జగదీష్ కుమార్, కాంట్రాక్టర్ రఘు రామకృష్ణ వైసిపి రాష్ట్ర కార్యదర్శి, వైసిపి నాయకులు సానికొమ్ము శ్రీనివాస రెడ్డి, రాష్ట్ర ఖనిజాభివృద్ధి సంస్థ డైరక్టర్ కసిరెడ్డి వెంకట రమణారెడ్డి, మర్రిపూడి, కెకెమిట్ల ఎంపిపిలు వాకా వెంకట రెడ్డి, మోరబోయిన మురళికృష్ణ, మాజీ ఎంపిపి, జడ్‌పిటిసి నరసింహారావు, సాయి రాజేశ్వరరావు, వైసిపి నాయకులు గొలమారి చెన్నారెడ్డి, కల్లం సుబ్బారెడ్డి, శ్రీను, పొదిలి, కెకెమిట్ల మండల వైసిపి కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాస రెడ్డి, మోరా శంకర్ రెడ్డి, నగర పంచాయతీ అధ్యక్షురాలు ఎస్‌కె నూర్జాహాన్ బేగం, బిసిసెల్ అధ్యక్షులు పులగొర్ల శ్రీనివాసులు, మాదాలవారిపాలెం పిఎసిఎస్ అధ్యక్షుడు కె.బ్రహ్మారెడ్డి పాల్గొన్నారు.

తుపాకితో హల్‌చల్ చేసిన సచివాలయ ఉద్యోగి

ప్రజాశక్తి- కొమరోలు

ఓ సచివాలయ ఉద్యోగి తుపాకీతో హల్‌చల్ చేశాడు. ఈ ఘటన మండల పరిధిలోని మూలపల్లె గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. అందిన సమాచారం ప్రకారం... మండల పరిధిలోని రాజుపాలెం గ్రామ సచివాలయంలో పాలుగుల్ల మోహన్‌రెడ్డి అనే మాజీ ఆర్మీ ఉద్యోగి అగ్రికల్చర్ వెటర్నరీ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో మోహన్‌రెడ్డి తనవద్ద లైసెన్సుడ్ తుపాకీతో అర్ధరాత్రి సమయంలో హల్‌చల్ చేశాడు. దీంతో ఆందోళనకు గురైన గ్రామస్తులంతా ఏకమై మోహన్‌రెడ్డిని పట్టుకొని ఓ స్తంభానికి కట్టివేసి దేహశుద్ధి చేశారు. ఈ విషయం గురించి సమాచారం అందుకున్న ఎస్‌ఐ సుబ్బరాజు తన సిబ్బందితో కలిసి మూలపల్లె గ్రామానికి వెళ్లాడు. మోహన్‌రెడ్డిని అదుపులోకి తీసుకొని అతని వద్ద ఉన్న తుపాకీని స్వాధీనం చేసుకున్నాడు. అనంతరం మోహన్ రెడ్డిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు.

252 మందికి వైద్యపరీక్షలు

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ఉప్పుగుండూరు గ్రామంలో హైదరాబాద్‌కు చెందిన స్టార్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ జి. సుబ్బారావు ఆధ్వర్యంలో 252 మందికి షుగర్, బీపీ లాంటి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో శిబిరం నిర్వాహకుడు నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

ముప్పాళ్లలో అన్నదానం

నాగులుప్పలపాడు : మండల పరిధిలోని ముప్పాళ్ల గ్రామంలో వేంచేసియున్న శ్రీ అభయాంజనేయ స్వామి 12వ వార్షిక కళ్యాణ మహోత్సవం గురువారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సువర్చల ఆంజనేయ స్వామికి ఆకుపూజ, అభిషేకాలు నిర్వహించారు. గ్రామ సర్పంచి వైకుంఠ పద్మశ్రీ వీరాంజ నేయులు దంపతులు ఉభయ దాతలు గా వ్యవహరించారు. బ్రహ్మానంద శర్మ కళ్యాణ ఘట్టాన్ని నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి వాణిజ్య విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నల్లమలపు కష్ణారెడ్డి, గ్రామ పెద్దలు మండవ రామస్వామి, మండవ మురారి ,శ్రీధర్ కల్లూరి, రత్తయ్య, పెంట్యాల బోసు పాల్గొన్నారు

గిద్దలూరు ఎస్ఐగా మహేష్

గిద్దలూరు : గిద్దలూరు ఎస్ఐగా వెలగ మహేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతిభద్రతల పరి రక్షణకు కషి చేస్తామన్నారు. అసాంఘిక కార్యక్రమా లు, జూదం, అక్రమ మద్యంపై ప్రత్యేక దష్టి సారిస్తామన్నారు. ఈ సందర్భంగా పోలీసు సిబ్బంది ఎస్ఐ మహేష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. గతంలో ఇక్కడ ఎస్ఐగా పనిచేస్తున్న బ్రహ్మానాయుడు ఒంగోలు సిసిఎస్‌కు బదిలీపై వెళ్లారు.

లోఓల్టేజి సమస్యకు పరిష్కారం

దర్శి : దర్శి నగరపంచాయతీలోని 5వ వార్డుకు చెందిన ప్రజలు గత కొంతకాలంగా విద్యుత్ లోఓల్టేజి సమస్యతో బాధపడుతున్నాడు. ఈ విషయం గురించి స్థానిక వార్డుమెంబరు తాళ్ళూరి బాబూరావు ఎమ్మెల్యే డాక్టరు మద్దిశెట్టి వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లాడు. స్పందించిన ఎమ్మెల్యే విద్యుత్ అధికారులతో మాట్లాడి 10 విద్యుత్ స్తంభాలు, 3 ఫేస్ కండెక్టర్లు బిగించి లోఓల్టేజి సమస్యను పరిష్కారం చూపారు. ఈ సందర్భంగా స్థానికులు వార్డుమెంబరు, ఎమ్మెలే, విద్యుత్ అధికారులకు అభినందనలు తెలిపారు.

దర్శి : బక్రీద్ పండుగ సందర్భంగా ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

కలగా మిగిలిపోయిన 'శీతల గిడ్డంగి'

ధర్నాను జయప్రదం చేయాలి

ప్రజాశక్తి-సిఎస్.పురం

పెంచిన విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని కోరుతూ శుక్రవారం తహశీల్దారు కార్యాయలం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు సిపిఎం నాయకుడు ఉసా వెంకటేశ్వర్లు తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సర్దుబాటు ఛార్జీల పేరుతో విద్యుత్ వినియోగదారులపై భారం మోపుతున్నట్లు తెలిపారు. విద్యుత్ ఛార్జీల తగ్గించాలని కోరుతూ నిర్వహిస్తున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు.

వధూవరులను ఆశీర్వదిస్తున్న డాక్టర్ వెంకయ్య

వధూవరులకు ఆశీర్వాదం

ప్రజాశక్తి-టంగుటూరు

మండల పరిధిలోని ఎం. నిడమలూరు గ్రామానికి చెందిన కోడూరి శింగయ్య కుమారుడి వివాహ వేడుకలు గురువారం నిర్వహించారు. ఈ వేడుకల్లో పిడిసిసి బ్యాంకు చైర్మన్ డాక్టర్ మాదాసి వెంకయ్య పాల్గొని నూతన వధూవరులు కోడూరి వంశీ, కీర్తనను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎం. నిడమలూరు సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, మాజీ చైర్మన్ వల్లంరెడ్డి రమణారెడ్డి, వైసిపి నాయకులు దావులూరి సునీల్, నత్తల హరిబాబు, బొడ్డు శ్రీనివాసరావు, విజయ్ బాబు, హజరత్ పాల్గొన్నారు.

లక్ష్మీనరసింహంకు నివాళి

కొండపి : మండల పరిధిలోని గోగినేనివారిపాలెంలో టిడిపి నాయకుడు బొద్దులూరి మోహన్‌రావు తండ్రి బొద్దులూరి లక్ష్మీనరసింహం దశదిన కర్మ గురువారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ డోలాశ్రీ బాలవీరాంజనేయస్వామి, టిడిపి నాయకుడు దామచర్ల పూర్ణచంద్రరావు పాల్గొని లక్ష్మీనరసింహం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నరస్సారెడ్డి, వసంతరావు, దామా మురళి, గుండపనేని రామూర్తి నాయకుడు, చింతల వెంకటరావు, సుబ్బారావు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మాజీ మంత్రి శిద్దా ప్రత్యేక పూజలు

చీమకుర్తి : తొలి ఏకాదశి సందర్భంగా స్థానిక హరిహర క్షేత్రంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మిపద్మావతి దంపతులు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొలుత ఆలయ పండితులు శిద్దారాఘవరావు దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శిద్దా ట్రస్టుప్రతినిధి శిద్దా సుధాకర్ దంపతులు పాల్గొన్నారు.

కుళాయిల ఏర్పాటుకు శంకుస్థాపన

ప్రజాశక్తి-హనుమంతునిపాడు

మండల పరిధిలోని హనుమంతపురం పంచాయతీ పరిధిలోని కొత్తపల్లె గ్రామంలో జలజీవన్ మిషన్ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ కుళాయి ఏర్పాటుకు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచి మధుసూదనరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి తిరుపతిరెడ్డి, కాశయ్య, వెంకటేష్‌రెడ్డి, నారాయణరెడ్డి, సుందరయ్య, సైట్ ఇంజినీర్ కత్తి కిషోర్ పాల్గొన్నారు.

యువకుడి మృతదేహం లభ్యం

మార్కాపురం: స్థానిక సప్తగిరి లాడ్జి సెంటర్‌లో నివాసం ఉంటున్న మతి స్థిమితం లేని పుప్పాల రూప్ (24) గత నాలుగు రోజులుగా కనిపించకుండా పోయాడు. ఈ నేపథ్యంలో గుండ్లకమ్మ నదిలో గురువారం రూప్ మృతదేహం లభ్యమైంది. ట్రైనీ ఎస్పి సురానా అంకిత మహవీర్, సిఐ ఎం.భీమానాయక్, పట్టణ ఎస్ఐ ఎ.శశికుమార్ గుండ్లకమ్మ నది వద్దకు చేరుకొని మృతదేహాన్ని బయటకు తీయించారు.పట్టణ ఎస్ఐ ఎ,.శశికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

రూ. 60లక్షల నిధులు వృథా

ప్రజాశక్తి-మార్కాపురం

ప్రభుత్వాలు మారినా... పాలన ఒకే విధంగా సాగాలి. ప్రజా అవసరాలకు ఎలాంటి విఘాగతం కలగనీయరాదు. మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో రైతుల ప్రయోజనాల కోసం చేపట్టిన శీతల గిడ్డంగి నిర్మాణం అర్ధాంతరంగా నిలిచిపోయింది. దీంతో ఈ ప్రాంత రైతులకు ఇక్కట్లు తప్పలేదు. గత తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో ప్రారంభించిన శీతల గిడ్డంగి నిర్మాణ పనులు వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత నిలిచిపోవడం విమర్శలకు తావిస్తోంది. నాలుగేళ్లు దాటినా శీతల గిడ్డంగి నిర్మాణంలో అడుగు ముందుకు పడనేలేదు. ఇప్పటి వరకు నిర్మాణం కోసం వెచ్చించిన రూ. 60 లక్షల నిధులు వృథా కావడం తప్ప మరొకటి లేదనే చెప్పాలి.

మార్కాపురం ప్రాంతంలో ప్రధాన పంటల్లో మిర్చి సాగు ప్రధానమైనది. మిర్చి దిగుబడుల సమయంలో ఈ ప్రాంతంలో శీతల గిడ్డంగి లేకపోవడంతో గుంటూరు ప్రాంతానికి తరలించుకోవాల్సి వస్తోంది. ఒక్కో దశలో మిర్చి దిగుబడులను నిల్వ ఉంచేందుకు శీతల గిడ్డంగులు ఖాళీ లేక... ధర గిట్టుబాటు కాకపోయినా అమ్ముకోక తప్పడం లేదు. శీతల గిడ్డంగుల్లో నిల్వ ఉంచి ధర పెరిగిన

అర్ధాంతరంగా నిలిచిన శీతల గిడ్డంగి నిర్మాణం

సమయంలో అమ్ముకోవాలనేది రైతుల ఆలోచన. శీతల గిడ్డంగులు అందుబాటులో లేకపోవడం... అవసరానికి తగినన్ని లేని కారణంగా రైతులు దిగుబడులను నిల్వ ఉంచుకోలేక ధర తక్కువే అయినా అమ్ముకోవాల్సిందే.

ఇలాంటి పరిస్థితితులు కొంతైనా తగ్గించేందుకు గత ప్రభుత్వ కాలంలో మార్కాపురం వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శీతల గిడ్డంగి మంజూరు చేసింది. దాని నిర్మాణం కోసం అవసరమైన నిధులను కేంద్రం ఇవ్వనుంది. రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలో ఆ నిధులు వెచ్చించాల్సి ఉంది. మార్కాపురం శీతల గిడ్డంగి నిర్మాణం కోసం రూ. 5 కోట్లు అప్పట్లో మంజూరు చేశారు. టెండర్లు కూడా పూర్తయ్యాయి. అప్పట్లో మంత్రిగా ఉన్న నారా లోకేష్ చేతుల మీదుగా 2018 నవంబర్ 29న శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. పునాదుల దశ దాటింది. ఆఫీసు పై కప్పు పూర్తి చేసుకుంది. శీతల గిడ్డంగి నిర్మాణం మాత్రం పునాదిలో పిల్లర్ల వరకు పూర్తయ్యాయి. ఇంతలో వైసిపి ప్రభుత్వం మారడంతో రాష్ట్ర వ్యాప్తంగా 25 శాతం దాటని పనులన్నీ ఆపాలని ఆదేశించారు. అందులో మార్కాపురంలోని శీతల గిడ్డంగి కూడా ఉంది. అప్పటి నుంచి పనులు పూర్తిగా నిలిచిపోయాయి. ప్రస్తుతం పిల్లర్ల ఇనుప రాడ్లు కూడా ఎందుకూ పనికి రాకుండా తుప్పు పట్టాయి. ఇప్పటి వరకు రూ. 60 లక్షల మేర బిల్లులు కూడా కాంట్రాక్టర్‌కు చెల్లించారు. అసంపూర్తిగా మిగిలిన శీతల గిడ్డంగి ఎందుకూ పనికిరాకుండా పోయింది. దాని కోసం ఖర్చు చేసిన నిధులు కూడా వృథా అయ్యాయనే చెప్పాలి. మార్కాపురం ప్రాంతంలో శీతల గిడ్డంగి అందుబాటులో లేకపోవడంతో రైతులు ఎప్పటి మాదిరిగానే కష్టాలు... నష్టాలను చవిచూడాల్సి వస్తోంది. సంబంధిత అధికారులు శీతల గిడ్డంగి అవసరాన్ని గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని ఈ ప్రాంత రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు.

అది 'జగనన్న నరకాసుర' : ఉగ్ర

హనుమంతునిపాడు : జగనన్న సురక్ష పథకం జగనన్న నరకాసురలా ఉందని టిడిపి కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి తెలిపారు. భవిష్యత్తుకు గ్యారెంటీ పేరుతో ఇటీవల టిడిపి జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడు ప్రకటించిన మేనిఫెస్టోపై మండల పరిధిలోని నందనవనం, మంగంపల్లి, ఉమ్మన్నపల్లి గ్రామాల్లో ప్రజలకు వివరించారు. టిడిపి మండల అధ్యక్షుడు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని రకాల వస్తువుల ధరలు పెరగడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాశం వెంకటేశ్వర్లు, చీకటి వెంకట సుబ్బయ్య, మువ్వా రంగసాయి, గాయం రామిరెడ్డి, గంగిరెడ్డి రమేష్‌రెడ్డి, కూడాలి దశరథ, రామకష్ణ, గాయం కష్ణారెడ్డి, కూడాలి రోశయ్య పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి



నియామకపు పత్రం అందజేస్తున్న ముత్తిరెడ్డి వెంకటరెడ్డి

నియామక పత్రం అందజేత

ప్రజాశక్తి-వెలిగండ్ల

టిడిపి మండల ఉపాధ్యక్షుడిగా మెటాటి వెంకట సుబ్బారెడ్డి నియమితులయ్యాడు. ఈ మేరకు సబ్బారెడ్డికి టిడిపి అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి గురువారం నియామక పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, మండల రైతు అధ్యక్షుడు మీనిగ కాశయ్య, తెలుగు యువత అధ్యక్షుడు కర్నాటి భాస్కర్‌రెడ్డి, అక్కి రాజేంద్ర, బతుల తిరపతిరెడ్డి, వెన్నా రమణారెడ్డి, వేణు, కారంపూడి వెంకటేశ్వర్లు, రాజరత్నం, కారంపూడి కష్ణారావు, గజ్జల భాస్కర్‌రెడ్డి, గజ్జల రామలక్ష్మణ, కేలం చంద్ర తదితరులు పాల్గొన్నారు.

ప్రతాప్‌కు సన్మానం

టిడిపి మండల ప్రధాన కార్యదర్శిగా గోనా ప్రతాప్ నియమితులయ్యారు. అందులో భాగంగా శ్రేష్ట ఫౌండేషన్ చైర్మన్ తగరం ఇమ్మానుయేల్ ఆధ్వర్యంలో ప్రతాప్‌ను గురువారం సన్మానించారు. ఈ కార్యక్ర మంలో క్రిస్టియన్ మైనారిటీ రాష్ట్ర కార్యదర్శి తాతపూడి జాన్సన్, ఎస్‌సి సెల్ అధ్యక్షుడు గోనా వెంకటయ్య, ఐటిడిపి కోఆర్డినేటర్ దేవా, టీడీపీ నాయకులు అంకయ్య పాల్గొన్నారు.

ఘనంగా పాలంక తిరునాళ్ల

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

నల్లమల అటవీ ప్రాంతంలోని పాలంక తిరునాళ్ల తొలి ఏకాదశి సందర్భంగా గురువారం ఘనంగా నిర్వహించారు. గుంటూరు, తిరునాళ్లకు మహబూబ్ నగర్, కర్నూలు, ప్రకాశం, విజయవాడ, హైదరాబాదు తదితర ప్రాంతాల నుంచి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు. కాలి నడకన వచ్చే యాత్రికులు ముందుగా కృష్ణానదిలో స్నానం ఆచరించారు. అనంతరం ఆలాటం కోటలో ఉన్న ఆంజనేయ స్వామిని దర్శించి వీరభద్రస్వామి సన్నిధికి చేరుకున్నారు. యర్రగొండపాలెం నుంచి వెంకటాద్రిపాలెం మీదుగా పాలుట్ల వెళ్ళే రహదారిలో పొన్నలబైలు వద్ద తూర్పు దిక్కున పాలంక వీరభద్రస్వామి క్షేత్రం దర్శనమిస్తుంది. ఆ క్షేత్రానికి కుడివైపున వినాయకుడి గుడి, భద్రకాళిమాత, మహిశాస్త్ర మర్ధిని శివాలయం, పంచముఖ బ్రహ్మదేవాలయం పది అడుగుల ఎత్తు గల నాగేంద్రుడి పుట్ట ఉన్నాయి. ఈ క్షేత్రానికి ఎడమ వైపున ఉన్న స్థానాల ఘటికగా పిలువబడుతున్న సుమారు 300 అడుగుల ఎతైన జలపాతం ప్రత్యేక ఆకర్షణగా కనిపిస్తుంది. తిరునాళ్లలో సుమారు 15 వేల మంది పాల్గొన్నారు.

భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను గురువారం జరుపుకున్నారు. ఈద్గా వద్ద ముస్లిం మత పెద్ద సయ్యద్ మౌలానా మహ్మద్ ఇస్మాయిల్ హిదయతుల్లా బక్రీద్ ప్రత్యేక నమాజ్ చదివించారు. **పెద్ద దోర్నాల :** ముస్లిం సోదరులు భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజులు చేశారు. **త్రిపురాంతకం :** ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక నమాజులు చదివారు. **టంగుటూరు :** ముస్లిం సోదరులు రంజాన్ పండుగను గురువారం ఘనంగా జరుపుకున్నారు. బక్రీద్ పర్వదినాన్ని పురస్కరించుకొని బుధవారం రాత్రి నుంచే పట్టణంలోని ఈద్గా, మసీదులను రంగు రంగు విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలోని మసీదు నమాజ్ చేశారు. అనంతరం ట్రంకు రోడ్డులోని ఈద్గా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ఖాదర్ బాషా, ముస్లిం మతపెద్దలు షేక్ నసీమ్ అబ్దుల్ జబ్బార్, షేక్ యాసిన్, దర్గా మౌలాలి, సయ్యద్ రహంతుల్లా పాల్గొన్నారు. **శింగరాయకొండ :** ముస్లిం సోదరులు బక్రీదు పండగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈద్గా వద్ద నమాజ్ నిర్వహించారు. **పొదిలి :** ముస్లిం సోదరులు బక్రీద్ పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్ద చెరువు సమీపంలోని ఈద్గా ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

శింగరాయకొండలో నమాజ్ నిర్వహిస్తున్న ముస్లింలు

ప్రజాశక్తి
7
శుక్రవారం 30 జూన్ 2023

మిర్చి విత్తనాల ధర పైపైకి..

- కిలో విత్తనాల ధర లక్ష
- డిమాండ్‌ను బట్టి ధర పెంచుతున్న వ్యాపారులు
- ఆందోళనలో రైతులు

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

బ్రాండెడ్ మిర్చి విత్తనాలు మండుతున్నాయి. గత ఏడాది అధిక దిగుబడులు వచ్చిన విత్తనాలు కిలో రూ. లక్ష పలుకుతున్నాయి. గత ఏడాది వాతావరణ అనుకూలత, నల్లి తెగులు తట్టుకొని కొన్ని రకాల వెరైటీ విత్తనాలు ఎకరాకు 15 క్వింటాళ్లు మేర దిగుబడులు వచ్చాయి. గతంలో కిలో రూ. లక్ష పలికిన ఆర్మూర్ విత్తనం నల్లబజారుకు తరలిపోవడంతో ప్రభుత్వమే రంగంలోకి దిగి రైతులకు నేరుగా సరఫరా చేసిన విషయం తెలిసిందే. గత ఏడాదిలో మంచి దిగుబడులు వచ్చిన క్లాసిక్, సూరజ్, 414 విత్తనాల కోసం రైతులు ఎగబడుతున్నారు.

ఇతర పంటలతో పోలీస్తే..

ఇతర పంటలతో పోలిస్తే గత ఏడాది మిర్చి సాగు ఆశాజనకంగా ఉంది. ఈ ఏడాది జిల్లా వ్యాప్తంగా 1.20 లక్షల ఎకరాల్లో మిర్చి సాగుకు రైతులు సిద్ధమవుతున్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలోని యర్రగొండపాలెం, పుల్లలచెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు మండలాల్లో గత సీజన్‌లో 28,350 ఎకరాల్లో మిర్చి సాగు చేశారు. ఈ ఏడాది 32 వేల ఎకరాలు దాటుతుందని ఉద్యాన శాఖాధికారుల అంచనా. ఎకరాకు 10 నుంచి 12 ప్యాకెట్లు (ఒక్కో ప్యాకెట్ 100 గ్రాములు) విత్తనాలు అవసరం. సాధారణంగా జులై ఆఖరులో మిర్చి సాగు మొదలవుతుంది. అయితే కంపెనీలు చేస్తున్న ప్రచారం, విత్తన మార్కెట్‌లో హడావుడి కారణంగా భవిష్యత్తులో ఇంకా ధరలు పెరుగు తాయోమో, ఆకంపెనీ విత్తనాలు అయిపోతాయోమోనని రైతులు కంగారు పడుతున్నారు. దీన్ని ఆసరాగా తీసుకొని వ్యాపారులు విత్తన ధరలు అమాంతంగా పెంచేస్తున్నారు. విత్తన విక్రయాలు 10 నుంచి 15 రోజుల కిందటే మొదలవగా రోజుకో రకంగా ధర ఉంటోంది. తొలుత విత్తనాల ప్యాకెట్ ధర రూ. 1,200 ఉంది. ప్రస్తుతం రూ.2 వేలకు చేరింది. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు సరఫరా చేయడంలేదు. జిల్లా వ్యాప్తంగా 600 కిలోల వరకూ మిర్చి విత్తనాల అవసరమని, అదే యర్రగొండపాలెం నియోజకవర్గం వరకు 200 కిలోల మిర్చి విత్తనాల అవసరం ఉంటుందని తాము ఏపీ సీడ్స్‌కు ఇండెంట్ పెట్టామని అధికారులు చెబుతున్నారు.

ఆర్బీకేల్లో ఇస్తే తిప్పలుండవు

పాశం వెంకటేశ్వర్లు, మిర్చి రైతు, కుందంపల్లి

ప్రతిఏటా 10 ఎకరాల్లో మిర్చి సాగు చేస్తున్నా. మూడేళ్ల కిందట ఎకరాకు 20 క్వింటాళ్ల చొప్పున దిగుబడి వచ్చింది. గతేడాది 10 నుంచి 12 క్వింటాళ్లే వచ్చింది. 10 నుంచి 15 శాతంగా ఉండాల్సిన తాలు 25 నుంచి 30 శాతం వరకూ ఉంది. ఏదో కంపెనీ విత్తనాలు బాగాన్నాయని చెబితే కొనడానికి వెళ్లా అప్పటికే రూ.1200 నుంచి రూ.1600కు పెంచారు. ప్రస్తుతం రూ.2. పలుకుతుంది. రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు సరఫరా చేస్తే ఆర్థిక భారం తప్పుతుంది.

రైతు భరోసా కేంద్రాల ద్వారా విత్తనాలు పంపిణీ

ఆదిరెడ్డి, ఉద్యాన శాఖాధికారి, యర్రగొండపాలెం

మిర్చి విత్తనాలను రైతు భరోసా కేంద్రాల ద్వారా విక్రయించేందుకు అన్ని ఏర్పాట్లు చేశాం. యర్రగొండపాలెం నియోజకవర్గానికి 200 కిలోల మిర్చి విత్తనాలు అవసరమని ఇండెంట్ పెట్టాం. ప్రభుత్వం సరఫరా చేయగానే రైతులకు విక్రయిస్తాం.

పట్టణ ఎస్ఐగా అనిల్ బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి-అద్దంకి

పట్టణంలో ట్రాఫిక్ సమస్యను తీర్చడంతో పాటు శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పనిచేస్తామని, ప్రజలు సహకరించాలని నూతనంగా గురువారం బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ అనిల్ అన్నారు. అమృతలూరు నుంచి బదిలీపై ఇక్కడకు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జి సీఐ ఉమేష్ చంద్రను కలసి పుష్పగుచ్ఛం అందించారు. సిబ్బందిని పరిచయం చేసుకున్నారు.

తూర్పు తక్కెళ్లపాడులో ఆలయ ప్రతిష్ట

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని తూర్పు తక్కెళ్లపాడు గ్రామంలో నూతనంగా నిర్మించిన అపదుద్ధారక కోదండ రామస్వామి దేవాలయం ప్రతిష్ట బుధవారం వైభవంగా జరిగింది. నూతనంగా నిర్మించిన ఈ ఆలయంలో శ్రీ సీత లక్ష్మణ హనుమత్ సమేత, శ్రీ అపదుద్ధారక కోదండ రామస్వామి నూత సిలామయ, లోహమయ, జీవధ్వజ, విమాన కలశ, ద్వారపాలక ప్రతిష్ట మహొూత్సవాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో, వేదమంత్రాల నడుమ నిర్వహించారు. శ్రీమత్ అద్దంకి తిరుమల శ్రీనివాస నృసింహ తాతాచార్యులు (చిన్న అయ్యగారు) వారి పర్యవేక్షణలో, బృందావనం ఆదిత్య నృసింహాచార్యుల యాజకత్వంలో పంచాహ్నికంగా నిర్వహించారు. చివరి రోజు అయినా బుధవారం చిన్న అయ్యగారు నిర్ణయించిన సుముహూర్తంకు ప్రతిష్ట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచే కాకుండా బాపట్ల, ప్రకాశం, గుంటూరు, జిల్లాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు తరలివచ్చారు. ప్రతిష్ట కార్యక్రమానికి ముందు శ్రీనివాస నృసింహ తాతాచార్యులు – సీతాలక్ష్మి దంపతులను బంధు గణాన్ని యాజ్జీక స్వామి, గ్రామపెద్దలు శిష్య బృందం మేళ తాళాలతో దేవాలయం వరకు ఊరేగింపుగా తీసుకు వెళ్లారు. ప్రతిష్ట కార్యక్రమం అనంతరం పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామస్తులు నవధాన్యాలను అగ్నిదేవుడికి సమర్పించి భక్తి ప్రపత్తులు చాటుకున్నారు. భక్తులకు ఉత్సాహం కలిగించే విధంగా ఉపన్యాసకులు శ్రీరామ కథను కళ్లకు కట్టినట్టు వివరించారు. ఈ సందర్భంగా వైసీపీ అద్దంకి నియోజకవర్గం ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య, రాష్ట్ర మార్కెటింగ్ శాఖ కన్వీనర్, ప్రభుత్వ సలహాదారు బత్తుల బ్రహ్మానందరెడ్డి, రాజకీయ, వాణిజ్య, వ్యాపారవేత్తలు స్వామిని దర్శించుకున్నారు. అనంతరం అతిథులను, ప్రముఖులను శాలువాలు మెమొంటోలతో ఘనంగా సత్కరించారు. పెద్దఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీరామ్ ఆలయ ట్రస్ట్ కమిటీ సభ్యులు ఈ ఏర్పాట్లు చేశారు.

ధ్వజస్తంభాన్ని ప్రతిష్టిస్తున్న దృశ్యం

రోటరీ క్లబ్ ద్వారా విద్యార్థులకు సైకిళ్లు అందిస్తున్న దృశ్యం

విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి-అద్దంకి

రోటరీ క్లబ్ ఆఫ్ సింగరకొండ అద్దంకి ఆధ్వర్యంలో ప్రకాశం ప్రభుత్వ బాలికల పాఠశాలలో గురువారం 204 సైకిళ్ళు విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తహశీల్దార్ జివి సుబ్బారెడ్డి, సీఐ ఉమేష్, మండల విద్యాశాఖ అధికారులు పివి రాఘవరావు బి సుధాకరరావు హాజరయ్యారు. ప్రభుత్వ బాలికల పాఠశాలతో పాటుకాకానిపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, తిమ్మాయపాలెం, శంఖవరప్పాడు, ధర్మవరం, మేదరమెట్ల పాఠశాలలకు చెందిన విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. సందర్భంగా తహశీల్దార్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ రోటరీ స్వచ్ఛంద సంస్థ విద్యార్థులకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తుందని, వీటిని వినియోగించుకుని బాగా చదువుకొని చదువులలో మంచిగా రాణించాలని పేర్కొన్నారు. సీఐ ఉమేష్ మాట్లాడుతూ ఈ సైకిల్ వలన సకాలంలో పాఠశాలకు చేరుకోగలుగుతారని వీటిని వినియోగించుకోవాలని కోరారు. రోటరీ అధ్యక్షులు సందిరెడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ తన పదవీకాలంలో ఇది చాలా పెద్ద ప్రాజెక్టుని రోటరీ 315 జిల్లాలో సింగరకొండ అద్దంకి క్లబ్ మొదటి స్థానంలో నిలిచింది అన్నారు. దీనికి సహకరించిన సభ్యులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. సైకిల్ రవాణా ఖర్చుకు సహకరించిన దామా హనుమంతరావు, మణికొండ నాగరాజు, శివయ్య, పూనాటి రామయ్య కు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ సెక్రెటరీ చిన్ని మురళీకృష్ణ కోశాధికారి తమన శ్రీనివాసరావు సభ్యులు వీరవల్లి సుబ్బారావు, పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, పిఎల్‌వి నరసింహారావు, నర్రా శ్రీలక్ష్మి, జె శివకుమారి, కొల్లా భువనేశ్వరి, షేక్ మొహమ్మద్ రఫీ, మల్లాది శ్రీనివాసరావు, పి రామ కోటేశ్వరరావు, చప్పిడి వీరయ్య కూకట్ల సుబ్బారావు రోటరీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏకలవ్యుడికి ఘన నివాళి

ప్రజాశక్తి-బాపట్ల రూరల్

ఏపి ఎరుకల సేవా సంఘం ఆధ్వర్యంలో ఏకలవ్యుడికి ఘన నివళులర్పించారు. ఎరుకుల జాతి మూలపురుషుడు ఏకలవ్య జన్మదినం సందర్భంగా మండలంలోని స్టువర్టుపురం గ్రామంలో ఏకలవ్య విగ్రహానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకలవ్యుడు త్యాగానికి, ఏకాగ్రతకు ప్రతీక అన్నారు. గురువు లేకపోయినా ఏకాగ్రతతో విలువిద్యను ఎంతో కష్టపడి నేర్చుకున్నాడు. ద్రోణుడు ఏకలవ్య బొటనవేలు అడిగిన గురుదక్షిణ కోసం ఏకలవ్యుడు కుడిచేతి బొటనవేలు ఇచ్చి గురు భక్తిని చాటుకున్నాడని అన్నారు. ఈ సమావేశంలో ముఖ్య అతిథులుగా రాష్ట్ర కమిటీ చైర్మన్ పాలపర్తి శ్రీనివాసరావు, రాష్ట్ర క్రమశిక్షణ సంఘ అధ్యక్షులు బోగిరి శ్రీకాంత్ మిత్ర, రాష్ట్ర కమిటీ ట్రెజరర్ జాలగిరి లీలా శంకర్, గుంటూరు జిల్లా అధ్యక్షులు మేడ గోపి, రాష్ట్ర కమిటీ సోషల్ మీడియా కన్వీనర్ కుంభ చంద్ర, బాపట్ల జిల్లా అధ్యక్షులు పాకాల రాజేష్ బాబి, బాపట్ల జిల్లా సెక్రెటరీ కిరణ్, జిల్లా చైర్మన్ జగదీష్ పాల్గొన్నారు.

అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

242వ రోజుకు అన్న క్యాంటీన్

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ వేగేశన నరేంద్రవర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ 242వ రోజుకు చేరింది. గురువారం బాపట్లకు చెందిన సబ్బినేని లక్ష్మి భవాని పుట్టినరోజు సందర్భంగా తల్లిదండ్రులు కిషోర్–శ్రీదేవి సహకారంతో దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేశారు. పేదల ఆకలి తీర్చే ఇంత మంచి కార్యక్రమంలో భాగస్వాములై తమ సహకారాన్ని అందించిన దాతలకు నరేంద్రవర్మ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా దాతలు కిషోర్‌ను, శ్రీదేవిని సన్మానించారు.

'వర్తమానం'కు బహుమతి

ప్రజాశక్తి-అద్దంకి

రామాంజనేయులు

తానా ఈ–బుక్ ప్రచురణకు ఎన్నికైన చెన్నుపాటి రామాంజనేయులు రచించిన పద్య కావ్యం 'వర్తమానం'కు బహుమతి లభించింది. జులై 7,8,9 తేదీలలో అమెరికాలో తానా సభలు జరుగనున్నాయి. ఈ సందర్భంగా తానా వారు పద్య రచన పోటీలు నిర్వహించారు. పోటీలో గెలుపొందిన రెండు ఉత్తమ రచనలకు బహుమతులు అందజేస్తారు. దీనిలో రామాంజనేయులు రాసిన 'వర్తమానం' ఉండడం అభినందనీయం. ఈ సమాచారం తానా వారు ప్రకటించారు.

కంది, పత్తి పంటలకు బీమా సొమ్ము విడుదల

ప్రజాశక్తి-అద్దంకి

అద్దంకి మండలంలో ఖరీఫ్–2022కు సంబంధించి డాక్టర్ వైఎస్సార్ పంటల బీమా పథకం ద్వారా కంది మరియు పత్తి పంటలకు బీమా వచ్చినట్లు మండల వ్యవసాయాధికారి కొర్రపాటి వెంకటకృష్ణ గురువారం తెలిపారు. ఆర్‌బికెల వారీగా ప్రిలిమినరీ జాబితాలు సోషల్ ఆడిట్ కొరకు ఆర్‌బికెల వద్ద 3వ తేదీ వరకు ప్రదర్శన చేస్తున్నట్లు తెలిపారు. మండలంలో కంది పంటకి సంభందించి 302 మంది రైతులకి 430.19 ఎకరాలకు 34.93 లక్షలు మరియు పత్తి పంటకు 121 మంది రైతులకు 178.88 ఎకరాలకు 16.59 లక్షల రూపాయలు మంజూరైందని తెలిపారు. సోషల్ ఆడిట్‌లో ఏమైనా అభ్యంతరాలు ఉంటే ఆర్‌బికెల వద్ద తెలియజేయాలని కోరారు.

అవినీతికి తావులేకుండా పాలన

రాష్ట్ర మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డితోనే అవినీతి రహిత పాలన సాధ్యమని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. సంక్షేమ పథకాల సొమ్మును నేరుగా లబ్దిదారుల ఖాతాల్లోకి వేస్తూ అవినీతికి తావులేకుండా పారదర్శక పాలన సాగిస్తున్నారన్నారు. పుల్లలచెరువు మండలం సుద్దకురవ తాండాలో గురువారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ సంక్షేమ పథకాలు సక్రమంగా అందుతున్నాయా, ప్రభుత్వ పనితీరు ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, సర్పంచ్ వి వెంకటేశ్వర్లు నాయక్, వైసిపి మండల కన్వీనర్ బివి సుబ్బారెడ్డి, నాయకులు లింగంగుంట్ల రాములు, కె జానకీరఘు, దోమకాళ్ల వెంకటేశ్వర్లు, తహశిల్దార్ కె దాసు, ఎంపిడివో మరియదాసు, అన్ని శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

పోలవరం నిర్వాసితులకు విరాళాల సేకరణ

ప్రజాశక్తి-బాపట్ల

ఆంధ్ర రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం 120 గ్రామాల గిరిజనుల నివాసాలు, లక్ష ఎకరాల పంట పొలాలు త్యాగం చేసిన పోలవరం నిర్వాసితులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే పరిహారం చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సిహెచ్.గంగయ్య డిమాండ్ చేశారు. గురువారం పోలవరం నిర్వాసితులకు ఆర్థిక సహాయార్థం సిపిఎం ఆధ్వర్యంలో పాత బస్టాండ్ సెంటర్ నుండి భవననారాయణ స్వామి గుడి వరకు ప్రజల వద్ద నుండి విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా గంగయ్య మాట్లాడుతూ పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి ముందుగా నిర్వాసితులౌతున్న ప్రజలకు ఆర్అర్ ప్యాకేజీ కింద నష్టపరిహారం చెల్లించాలని చట్టంలో ఉన్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారికి ఎలాంటి సహాయం చేయలేదన్నారు. గత ఆగస్టులో సంభవించిన వరదల కారణంగా పోలవరం నిర్వాసిత గిరిజన ప్రజానీకం తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొన్నారని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం చెల్లించి.. న్యాయం చేయాలని పోలవరం నిర్వాసితులు సిపిఎం ఆధ్వర్యంలో ఈ నెల 20 నుండి జూలై 4వ తేదీ వరకు పాదయాత్ర నిర్వహిస్తూ విజయవాడకు చేరుకుంటారు. ఆ సందర్భంగా విజయవాడ ధర్నా చౌక్‌లో బహిరంగ సభ జరుగుతుందన్నారు. సభలో సిపిఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు పాల్గొంటున్నారని తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్ర ప్రజానీకం కోసం తమ ఆస్తులు త్యాగం చేసిన గిరిజన ప్రజానీకానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పరిహారం అందజేసి న్యాయం చేయాలని పాదయాత్ర నిర్వహిస్తున్న పోలవరం నిర్వాసితులకు ప్రజానీకం ఆర్థిక సాయం అందించి మద్దతు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి.కృష్ణమోహన్, నాయకులు కె.శరత్, సామెల్, సుభాషిణి, రాజా, రవి పాల్గొన్నారు.

ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకుందాం

- యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు పిలుపు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

పాఠశాలల మూసివేత, ఉపాధ్యాయ పోస్టుల కుదింపుతో ప్రభుత్వ విద్యా రంగం కుదించుకుపోతుందని, ఈ విద్యా రంగాన్ని కాపాడాల్సిన బాధ్యత తమపై ఉందని యుటిఎఫ్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు కె.శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. స్థానిక యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో గురువారం యుటిఎఫ్ జిల్లా కార్యవర్గ సమావేశం గురువారం జరిగింది. సమావేశానికి జిల్లా అధ్యక్షులు ఓవి వీరారెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా కె.శ్రీనివాసరావు మాట్లాడుతూ జీవో ఎంఎస్ నెంబర్ 117 ద్వారా పాఠశాలలు మూతపడడం, ఉపాధ్యాయ పోస్టులు కుదింపుతో పభుత్వ విద్యారంగం రోజురోజుకూ కుదించుకుపోతోందన్నారు. బోధనేతర పనులు, పాఠశాలల పని దినాలలో అనేక రకాల కార్యక్రమాలతో ఉపాధ్యాయులలో గందరగోళ పరిస్థితితులు ఏర్పడ్డాయన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను పాఠశాలలకు పంపించటానికి ఆసక్తి చూపడం లేదని, తద్వార విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ తగ్గుతుందన్నారు. ఇది సమాజానికి చాలా నష్టమని, ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యుటిఎఫ్‌పై ఉందన్నారు. యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి యస్.రవి మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ చేసిన తరువాత పెన్షన్ ఓ భరోసా అని, ప్రస్తుతం సిపిఎస్, జిపిఎస్‌తో భర్తీ కాదన్నారు. ప్రభుత్వ హామీ మేరకు ఓపిఎస్‌ను అమలు చేయాలని కోరారు. ప్రకాశం జిల్లా యు.టి.ఎఫ్ కార్యవర్గం ప్రభుత్వ బడులను కాపాడుకుంటామని, ఓ.పి.యస్ అమలు వరకు పోరాడుతామని తీర్మానించి "ప్రభుత్వ బడులను కాపాడుకుందాం" అనే పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు జె. కేశవరాజు, సహాధ్యక్షులు షేక్ అబ్దుల్ హై, సహాధ్యక్షురాలు జి.ఉమామహేశ్వరి, కోశాధికారి యస్. చిన్నస్వామి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డి.వీరాంజనేయులు, పి.రాజసులోచన, జిల్లా కార్యదర్శులు, ఆడిట్ కమిటీ సభ్యులు, కుటుంబ సంక్షేమ డైరెక్టర్లు, మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

శతకాలతో చెలరేగిన అభినవ్, విష్ణు

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అండర్-19 అంతర్ జిల్లాల వన్డే మ్యాచ్‌లో ప్రకాశం బ్యాట్స్‌మెన్ ఎం.అభినవ్, జె.విష్ణుదత్తా శతకాలతో చెలరేగారు. దీంతో ప్రకాశం జట్టు కృష్ణాపై 80 పరుగుల తేడాదో ఘనవిజయం సాధించింది. గుంటూరు జిల్లా నరసరావుపేటలో జరుగుతున్న అండర్-19 వన్డే మ్యాచ్‌లలో భాగంగా ప్రకాశం, కృష్ణా జిల్లాల మధ్య జరిగిన మ్యాచ్‌లో ప్రకాశం జట్టు టాస్ గెలిచి నిర్ణీత 50 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 314 పరుగులు చేసింది. ఈ జట్లులో మున్నంగి అభివన్ 163(138 బంతుల్లో; 14 ఫోర్లు, 8 సిక్స్‌లు) నాటౌట్‌గా నిలవగా, జె.విష్ణు దత్తా 104(127 బంతుల్లో; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) శతకాలను నమోదు చేసుకున్నారు. కృష్ణా బౌలర్‌లలో సిహెచ్ యోచన్ 50 పరుగులిచ్చి 2 వికెట్లు సాధించారు.

234 పరుగులకే కృష్ణా పరిమితం

315 పరుగుల లక్ష్యంగా బ్యాటింగ్ చేపట్టిన కృష్ణా జట్టు 8 వికెట్ల నష్టానికి 234 పరుగులు మాత్రమే చేయగలిగింది. ఈ జట్టులో కెఎస్ఎన్ శ్రీ నిశ్చయ్ 67(98 బంతులలో; 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) పరుగులు చేయగా, కె.సాయి వర్ధన్ 34 పరుగులతో నాటౌట్‌గా నిలిచారు. మిగిలిన బ్యాట్స్‌మెన్ రాణించకపోవటంతో కృష్ణా జట్టుకు ఓటమి తప్పలేదు. ప్రకాశం జట్టు 80 పరుగుల తేడాతో విజయాన్ని అందుకుంది. ప్రకాశం బౌలర్‌లలో పి.దుర్గా బాలాజి 32 పరుగులిచ 3 వికెట్లు, జిజి పార్థసారథి 50 పరగులిచ్చి 2 వికెట్లు దక్కించుకున్నారు.

పాలంకలో ఉచిత వైద్య శిబిరం

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

మండలంలోని దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలంకలో తొలి ఏకాదశి పర్వదినం సంధర్భంగా పాలంకేశ్వరస్వామి దేవాలయంలో జరిగే ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు పాలుట్ల ప్రభుత్వ వైద్యాధికారి వెంకటేశ్వర్లు నాయక్ ఆధ్వర్యంలో గురువారం ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. భక్తులకు అవసరమైన పరీక్షలు నిర్వహించి చికిత్స అందించారు. మలేరియా జ్వరం రాకుండా ముందస్తు చర్యల్లో భాగంగా క్లోరోఫిన్ మాత్రలు పంపిణీ చేశారు. భక్తులు రద్దీగా ఉండడంతో తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ఈ వైద్య శిబిరాన్ని యర్రగొండపాలెం ఎస్సై జి కోటయ్య, అటవీ శాఖాధికారులు పర్యవేక్షించారు. ప్రజలను చైతన్యపరచి అవసరమైన మందులు తీసుకోవాలని భక్తులను కోరారు. ఈ వైద్య శిబిరంలో వైద్య సిబ్బంది జానారెడ్డి, జ్యోతిరాణి, అంజమ్మ, నలగాటి వెంకట్రామయ్య నాయుడు, శ్రీనివాసరావు, కొండయ్య తదితరులు పాల్గొన్నారు.

'బొమ్మరిల్లు'లో అన్నదానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

వైసిపి నగర యువజన అధ్యక్షులు కాకుమాను సునీల్ రాజ్ తనయుడు సుజయ్ జన్మదినం సందర్భంగా బొమ్మరిల్లు అనాథ ఆశ్రమంలో కేకును కోసి.. పిల్లలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కాకుమాను సునీల్‌రాజ్ మాట్లాడుతూ తమ కుమారుడు జన్మదిన వేడుకలను బొమ్మరిల్లులో జరుపుకోవటం ఆనందంగా ఉందన్నారు. బొమ్మరిల్లు నిర్వాహకులు ఖాసిం మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి సుజయ్ పుట్టినరోజు అనాథ పిల్లల మధ్యలో జరుపుతున్నారన్నారు. కార్యక్రమాన్ని నిర్వహించిన కాకుమాను సునీల్‌రాజ్‌ను ఆయన అభినందించారు. కార్యక్రమంలో సునీల్‌రాజ్ మిత్రులు, బొమ్మరిల్లు విద్యార్థులు పాల్గొన్నారు.

హామీ ఇచ్చిన వారంలోపే..

మాట నిలబెట్టుకున్న మంత్రి సురేష్

ప్రజాశక్తి-యర్రగొండపాలెం

దట్టమైన నల్లమల అటవీ ప్రాంతంలో గల పాలుట్ల, పొన్నలబయలు తదితర ప్రాంతాల్లో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించేందుకు గత మూడు రోజులు క్రితం మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ వెళ్లారు. రెండు రోజుల పాటు పాలుట్ల గిరిజన గూడెంలోనే ఉంటూ గిరిజనులతో గడిపారు. ఇంటింటికీ తిరిగారు. వారి సమస్యలు సావధానంగా విన్నారు. ఈ క్రమంలో పొన్నలబయలు గిరిజన గూడెంలో అంగన్‌వాడీ కేంద్రానికి బండ పరుపు లేక మట్టిపై కూర్చొని గిరిజన పిల్లలు చదువు కోవటాన్ని చూసిన మంత్రి సురేష్ చలించిపోయారు. వెంటనే అంగన్‌వాడీ కేంద్రానికి అవసరమైన బండ పరుపు నిమిత్తం టైల్స్‌ను పంపించి కేంద్రానికి మెరుగులు దిద్దుతానని చెప్పారు. పాలుట్ల గిరిజన గూడెంలో పర్యటించేటప్పుడు చాలా మంది గిరిజనులు కంప కొట్టడంతో మహిళలు బహిర్భుమికి పోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నాం. మరుగుదొడ్లు నిర్మించాలని సుమారు 150 మంది కోరారు. స్పందించిన ఆయన దశలవారీగా నిర్మిస్తానని చెప్పారు. మొదటగా 25 టాయిలెట్ పింగాణీలను, వాటిపైకప్పు రేకులను పంపిస్తానని మాట ఇచ్చారు. అలాగే మరికొందరు మహిళలు కుట్టు మిషన్లు లేని కారణంగా ఇబ్బందులు పడుతున్నామని మంత్రి సురేష్ దృష్టికి తీసుకెళ్లడంతో అడిగిన ఐదుగురికి మిషన్లు ఇస్తామని మాట ఇచ్చారు. ఆయన ఇచ్చిన మాట ప్రకారం వారం తిరగకముందే ఆయన సొంత నిధులతో గురువారం మరుగుదొడ్ల పింగాణిలు, టైల్స్, రేకులు, కుట్టు మిషన్లను పాలుట్లకు పంపించారు. వాటిని లబ్దిదారులకు చేర్చాలని ఆదేశించారు. దీంతో గిరిజనులు ఎంతో మంది హామీలు ఇచ్చారు గానీ.. మాట ఇచ్చిన వారంలోపు నెరవేర్చిన వ్యక్తి మంత్రి ఆదిమూలపు సురేషేనంటూ కొనియాడారు.

పాలుట్లకు పంపిస్తున్న సామగ్రి